रजिस्ट्री सं डी २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

विधायी II अनुभाग
राजभाषा खण्ड
तारीख

Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

## असाधारण
## EXTRAORDINARY
## అసాధారణ

भाग XVI अनुभाग I
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది


| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ४ | नई दिल्ली | सुक्रवार | १६ अगष्ट, १९९१ | २५ श्रवन, १९१३ शका | खंड ६ |
| No. 4 | New Delhi | Friday | 16th August, 1991 | 25 Sravan 1913 saka | Vol.-6 |
| సంఖ్య 4 | న్యూఢిల్లీ | శుక్రవారము | 16 ఆగష్టు, 1991 | 25 శ్రావణ, 1913 శక | సంపుటము 6 |


MINISTRY OF LAW AND JUSTICE
LEGISLATIVE DEPARTMENT

New Delhi, 12th May, 1990/22 Vaisakh, 1912 Saka

The Translations in Telugu of the following, namely :-

(1) The Indian Christian Marriage Act, 1872 (Act 15 of 1872) and (2) The Negotiable Instruments Act, 1881 (Act 26 of 1881) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative

Texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Law) Act, 1973 (Act 50 o 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 12 మే, 1990/22 వైశాఖ, 1912 శక.

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) ది ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజి యాక్ట్, 1872 (1872 లో 15వ చట్టము) మరియు (2) ది నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 (1881 లో 26 వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆచట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్రశాసనముల) చట్టము 1973 (1973 లో 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

A

# భారతీయ క్రైస్తవ వివాహ చట్టము, 1872.

1872లోని 15వ చట్టము.

(18 జూలై, 1872.)

క్రైస్తవుల వివాహములను భారత దేశములో జరుపుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించుటకును, సవరించుటకును అయిన చట్టము.

క్రైస్తవ మతమును అవలంబించిన వ్యక్తుల వివాహములను భారత దేశములో జరుపుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించుట, సవరించుట ఉపయుక్తమైనందున, ఈ క్రింది విధముగా ఇందుమూలముగా శాసనము చేయబడినది. ప్రస్తావన.

## ప్రారంభిక.

1. ఈ చట్టమును భారతీయ క్రైస్తవ వివాహ చట్టము, 1872 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము.

ఇది, 1956 నవంబరు 1 వ తేదీకి అవ్యవహిత పూర్వము తిరువాన్కూరు-కొచ్చిను, మణిపూరు మరియు జమ్ము-కాశ్మీరు రాజ్యములలో చేరియుండినట్టి రాజ్యక్షేత్రములు మినహా యావద్భారత దేశమునకు విస్తరించును. విస్తరణ.

2. (రద్దు చేయబడిన అనుశాసనములు) రద్దు చేయు చట్టము, 1938 (1938 లోని 1వ చట్టము) లోని 2వ పరిచ్ఛేదము మరియు అనుసూచి, భాగము 1 ద్వారా రద్దు చేయబడినది. రద్దు.

3. ఈ చట్టములో, విషయగతమైన, లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,- అర్థాన్వయ ఖండము.

"ఇంగ్లండు చర్చి" మరియు "ఆంగ్లికను చర్చి" అనగా శాసనము ద్వారా స్థాపితమైన ఇంగ్లండు చర్చి అని అర్థము, మరియు ఆ పదములు ఆ చర్చికి వర్తించును;

"స్కాట్లాండు చర్చి" అనగా శాసనము ద్వారా స్థాపితమైన స్కాట్లాండు చర్చి అని అర్థము;

"రోమ్ చర్చి" మరియు "రోమను క్యాథలిక్ చర్చి" అనగా రోమ్‌నందలి పోపును ఆధ్యాత్మిక గురువుగ భావించెడు చర్చి అని అర్థము; మరియు ఆ పదములు అట్టి చర్చికి వర్తించును;

"చర్చి" అను పదపరిధిలో ఏదేని చాపెల్, లేక సార్వజనిక ఆరాధనకై క్రైస్తవులు సాధారణముగ ఉపయోగించెడు ఇతర భవనము చేరియుండును;

"భారత దేశము" అనగా ఈ చట్టము విస్తరించునట్టి రాజ్యక్షేత్రములు అని అర్థము;

"మైనరు" అనగా ఇరువది ఒక్క సంవత్సరములు నిండనట్టియు, విధురుడు లేక విధవకానట్టియు వ్యక్తి అని అర్థము;

"క్రైస్తవులు" అను పదమునకు క్రైస్తవ మతమును అవలంబించిన వ్యక్తులు అని అర్థము;

మరియు "భారతీయ క్రైస్తవులు" అను పదబంధ పరిధియందు క్రైస్తవ మతమునకు మారిన భారత దేశీయులును, అట్లు క్రైస్తవులుగా నున్న వారి వంశీయులును చేరియుందురు.

1886 లోని 6వ చట్టము.

జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలు అనగా జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రీకరణ చట్టము, 1886 క్రింద నియమింపబడిన జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలు అని అర్థము.

## భాగము I.

### ఏ ఏ వ్యక్తులు వివాహములను జరుపవచ్చును.

వివాహములను చట్టము ననుసరించి జరుపవలసి యుండుట.

4. వివాహము చేసికొను వ్యక్తులలో ఒకరు గాని ఉభయులు గాని క్రైస్తవ మతమునకు చెందినవారైన ప్రతి సందర్భములోను వివాహమును ఈ తరువాతి పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి జరుపవలెను. అట్టి నిబంధనల ననుసరించి కాక అన్యథా జరుపబడిన ఏదేని అట్టి వివాహము ప్రభావశూన్యమగును.

ఏ ఏ వ్యక్తులు వివాహములను జరుపవచ్చును.

5. వివాహములు భారత దేశములో ఈ క్రింది విధముగ-

(1) ఒక చర్చి నియమములు, వైవాహిక క్రియలు, సంస్కారములు, ఆచారముల ననుసరించి వివాహము జరుపబడుచున్న పక్షమున ఆ చర్చిలో మత గురువుగా దీక్ష పొందినట్టి ఎవరేని వ్యక్తిచే;

(2) స్కాట్లాండు చర్చి నియమములు, వైవాహిక క్రియలు, సంస్కారములు, ఆచారముల ననుసరించి వివాహము జరుపబడుచున్న పక్షమున ఆ చర్చి యొక్క ఎవరేని మతాధికారిచే;

(3) వివాహములను జరుపుటకు ఈ చట్టము క్రింద లైసెన్సును పొందిన ఎవరేని మతగురువుచే;

(4) ఈ చట్టము క్రింద నియమింపబడిన వివాహ రిజిస్ట్రారుచే లేక అతని సమక్షమున;

(5) భారతీయ క్రైస్తవుల మధ్య జరుపబడు వివాహములకు వివాహ సర్టిఫికెట్లను ఇచ్చుటకు ఈ చట్టము క్రింద లైసెన్సు పొందిన ఎవరేని వ్యక్తిచే-

జరుపబడవచ్చును.

వివాహములను జరుపుటకు లైసెన్సులను ఇచ్చుట మరియు ప్రతిసంహరించుట.

6. రాజ్యప్రభుత్వము తన పరిపాలన క్రింద గల రాజ్యక్షేత్రములకు సంబంధించినంత మేరకు రాజపత్రములో అధిసూచన ద్వారా, ఆ రాజ్యక్షేత్రములలో వివాహములను జరుపుటకై మతగురువులకు లైసెన్సులను ఈయవచ్చును. మరియు అటువంటి అధిసూచన ద్వారానే ఆ లైసెన్సులను ప్రతిసంహరించవచ్చును.

వివాహ రిజిస్ట్రారులు.

7. రాజ్యప్రభుత్వము, తన పరిపాలనకు లోబడియున్న ఏదేని జిల్లా కొరకు, ఒకరిని లేక అంతకంటె ఎక్కువమంది క్రైస్తవులను, పేరుతోగాని లేక తత్సమయమున కలిగియున్న ఏదేని పదవి పేరుతో గాని, వివాహ రిజిస్ట్రారుగ లేక వివాహ రిజిస్ట్రారులుగ నియమించవచ్చును.

సీనియరు వివాహ రిజిస్ట్రారు.

ఏదేని జిల్లాలో ఒకరికన్న ఎక్కువ మంది వివాహ రిజిస్ట్రారులు ఉన్నయెడల, రాజ్యప్రభుత్వము వారిలో ఒకరిని సీనియరు వివాహ రిజిస్ట్రారుగా నియమించవలెను.

ఒక జిల్లాలో వివాహ రిజిస్ట్రారు ఒకరు మాత్రమే ఉండి, అట్టి రిజిస్ట్రారు ఆ జిల్లాలో లేనప్పుడు లేక అస్వస్థుడైనపుడు లేక అతని పదవి తాత్కాలికముగ ఖాళీగా ఉన్నప్పుడు, ఆ జిల్లా మెజిస్ట్రేటు ఆ జిల్లా యొక్క వివాహ రిజిస్ట్రారుగా ఉండి అట్లు వ్యవహరించవలెను. మెజిస్ట్రేటు, వివాహ రిజిస్ట్రారుగా ఎప్పుడు వ్యవహరించవచ్చును.

8. (ఇండియాలోని దేశీయ రాజ్యములలో వివాహ రిజిస్ట్రారులు) అనుకూలానుసరణ ఉత్తరువు, 1950 ద్వారా రద్దు చేయబడినది.

9. రాజ్యప్రభుత్వము, ఏ క్రైస్తవునకైనను అతని పేరుతో గాని లేక తత్సమయమున అతడు కలిగియున్న ఏదేని పదవి పేరుతోగాని భారతీయ క్రైస్తవుల మధ్య జరుగు వివాహముల విషయమున సర్టిఫికెట్లను ఇచ్చుటకై ప్రాధికారము నొసగును లైసెన్సును ఈయవచ్చును. భారతీయ క్రైస్తవుల మధ్య జరుగు వివాహముల విషయమున సర్టిఫికేట్లను ఇచ్చుటకై వ్యక్తులకు లైసెన్సుల నిచ్చుట.

ఏదేని అట్టి లైసెన్సును ఇచ్చినట్టి ప్రాధికారి దానిని ప్రతిసంహరించ వచ్చును. మరియు అట్లు ఇచ్చుట లేక ప్రతిసంహరించుట రాజపత్రములో అధిసూచింపబడవలెను.

## భాగము-II

### వివాహములను జరుపవలసిన సమయము, స్థలము.

10. ఈ చట్టము క్రింద ప్రతి యొక వివాహమును ఉదయము ఆరుగంటలు సాయంత్రము ఏడు గంటల మధ్య జరుపవలెను: వివాహమును జరుపవలసిన సమయము.

అయితే— మినహాయింపులు.

(1) ఉదయము ఆరుగంటలు సాయంత్రము ఏడు గంటల మధ్యకాక, ఏ సమయమునందైనను, వివాహమును జరుపుటకు అనుమతించుచు డయాసెస్ యొక్క ఆంగ్లికన్ బిషప్ లేక అతని కమిస్సరీ యొక్క సంతకము మరియు ముద్ర కలిగిన ప్రత్యేక లైసెన్సు క్రింద అట్లు వివాహము జరుపు ఇంగ్లండు చర్చి మతాధికారికి, లేక

(2) సాయంత్రము ఏడు గంటలు ఉదయము ఆరు గంటల మధ్య వివాహమును జరుపుటకై, ఆ వివాహము ఎచ్చట జరుపబడునో ఆ డయాసెస్ లేదా వికేరియేట్ యొక్క రోమన్ కాథలిక్ బిషప్ నుండి ఆ విషయమున సాధారణ లేదా ప్రత్యేక లైసెన్సును పొంది, లేదా అట్టి లైసెన్సును ఇచ్చుటకై అదే బిషప్ నుండి ప్రాధికారము పొందినట్టి వ్యక్తి నుండి అట్టి లైసెన్సును పొంది అట్టి వివాహమును జరుపు రోమ్ చర్చి మతాధికారికి, లేక

(3) స్కాట్లాండు చర్చి యొక్క నియమములు, వైవాహిక క్రియలు, సంస్కారములు మరియు ఆచారముల ననుసరించి వివాహమును జరుపు స్కాట్లాండు చర్చి మతాధికారికి—

ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు వర్తించదు.

11. ఇంగ్లండు చర్చి యొక్క ఏ మతాధికారియు ఆ చర్చి పద్ధతులననుసరించి సాధారణముగ ఆరాధన జరుగు చర్చిలో కాక ఇతరమైన ఏ స్థలములోనైనను— వివాహమును జరుపవలసిన స్థలము.

అట్టి స్థలమునుండి దగ్గరి దారి ద్వారా ఐదుమైళ్ళ దూరము లోపల అట్టి చర్చి ఏదియు లేకున్ననే తప్ప, లేక

అట్లు వివాహమును జరుపుటకై అతనికి ప్రాధికారము నొసగునట్టి డయాసిస్ యొక్క అంగ్లికన్ బిషప్ లేక అతని కమిస్సరీ యొక్క సంతకము, ముద్రగల ప్రత్యేక లైసెన్సును అతడు పొందియున్ననే తప్ప–

వివాహమును జరుపరాదు.

ప్రత్యేక లైసెన్సు కొరకు ఫీజు.

అట్టి ప్రత్యేక లైసెన్సు కొరకై – సదరు బిషప్ ఆయాసమయములందు ప్రాధికారము నొసగునట్టి అదనపు ఫీజును డయాసిస్ యొక్క రిజిస్ట్రారు ఛార్జి చేయవచ్చును.

## భాగము - III

## ఈ చట్టము క్రింద లైసెన్సు పొందిన మతగురువులు జరుపు వివాహములు.

జరుపదలచిన వివాహమును గురించిన నోటీసు.

12. ఈ చట్టము క్రింద వివాహములను జరుపుటకు లైసెన్సు పొందిన మత గురువుచే వివాహము జరిపించదలచినపుడెల్లను–

వివాహమును చేసికొనదలచిన వ్యక్తులలో ఒకరు, ఈ చట్టమునకు అనుబంధించబడిన మొదటి అనుసూచిలోగల ప్రరూపము ననుసరించిగాని అదే మాదిరి అర్థము వచ్చు ఇతర విధముగా గాని వివాహమును జరిపించుటకై తాను కోరుకొను మతగురువుకు వ్రాతమూలకముగా నోటీసు నీయవలెను, ఆ నోటీసులో ఈ క్రింది వాటిని తెలుపవలెను–

(ఏ) వివాహమును చేసికొనదలచిన ఉభయులలో ప్రతిఒక్కరి పేరు, ఇంటి పేరు మరియు వృత్తి, లేక స్థితి;

(బీ) వారిలో ప్రతిఒక్కరి నివాస స్థానము;

(సీ) వారిలో ప్రతిఒక్కరు అచ్చట నివసించిన కాలావధి; మరియు

(డీ) వివాహమును జరిపించవలసిన ఫలాన చర్చి, లేక ఫలాన ప్రైవేటు నివాస స్థానము:

అయితే, అట్టి ఉభయులలో ఏ ఒకరైనను, నోటీసులో పేర్కొనబడిన స్థలములో ఒక మాసముకన్న ఎక్కువ కాలము నివసించియున్నచో, అతడు లేక ఆమె ఒక మాసము మరియు అంతకు మించి అచట నివసించెనని ఆ నోటీసులో తెలుపవచ్చును.

అట్టి నోటీసును ప్రచురించుట.

13. వివాహము చేసికొనదలచిన వ్యక్తులు ఫలాన చర్చిలో వివాహము జరుపబడవలెనని కోరినయెడల, అట్టి నోటీసు అందజేయబడినట్టి మతగురువు, అందులో వ్యవహరించుటకు హక్కు కలిగియున్నయెడల, అతడు ఆ నోటీసును, అట్టి చర్చిలో స్పష్టముగా కాన్పించు ఏదో ఒక భాగములో అంటింపజేయవలెను.

నోటీసులను త్రిప్పిపంపుట, లేక అంతరణ చేయుట.

కాని, అతడు అట్టి చర్చిలో మతగురువుగా వ్యవహరించుటకు హక్కు కలిగి యుండనిచో అతడు తన ఇచ్ఛానుసారము, ఆ నోటీసును తనకు అందజేసినట్టి వ్యక్తికి దానిని త్రిప్పి పంపవచ్చును లేక ఆ చర్చిలో వ్యవహరించుటకు హక్కు కలిగిన మరొక మతగురువుకు దానిని అందజేయవచ్చును. అందుమీదట ఆ మతగురువు ఆ నోటీసును పైన తెల్పబడిన రీతిగా అంటింపజేయవలెను.

ప్రైవేటు నివాస స్థానములో చేసికొనదలచిన వివాహమును గురించిన నోటీసు.

14. ఒక ప్రైవేటు నివాస స్థానములో వివాహము జరుపబడవలెనని తలచినచో, 12వ పరిచ్ఛేదములో విహితపరచిన నోటీసు అందిన మీదట, మతగురువు దానిని జిల్లా వివాహ రిజిస్ట్రారుకు పంపవలెను. ఆ రిజిస్ట్రారు దానిని తన కార్యాలయములో స్పష్టముగ కాన్పించు ఏదో ఒకచోట అంటించవలెను.

15. వివాహము చేసికొనదలచిన వ్యక్తులలో ఒకరు మైనరు అయినప్పుడు, అట్టి నోటీసు అందిన ప్రతియొక మతగురువు, అది అందిన పిమ్మట ఇరువది నాలుగు గంటల లోపల 13వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల క్రింద దానిని త్రిప్పి పంపిననే తప్ప, ఆ జిల్లా వివాహ రిజిస్ట్రారుకు లేక అట్టి జిల్లాలో ఒకరి కన్న ఎక్కువ మంది రిజిస్ట్రారులు ఉన్నయెడల సీనియరు వివాహ రిజిస్ట్రారుకు అట్టి నోటీసు నకలును తపాలా ద్వారా గాని అన్యథా గాని పంపవలెను.

ఒక పక్షకారు మైనరు అయినప్పుడు నోటీసు నకలును వివాహ రిజిస్ట్రారుకు పంపుట.

16. వివాహ రిజిస్ట్రారు గాని సందర్భానుసారముగ సీనియరు వివాహ రిజిస్ట్రారు గాని ఏదేని అట్టి నోటీసు అందిన మీదట [illegible] కార్యాలయములో స్పష్టముగ కాన్పించు ఏదో ఒకచోట దానిని అంటించవలెను. సీనియరు రిజిస్ట్రారు సదరు నోటీసు నకలు నొకదానిని ఆ జిల్లాలోని ఇతర వివాహ రిజిస్ట్రారులందరికి పంపునట్లు చేయవలెను. వారు పైన ఆదేశింపబడిన రీతిలో అదేమాదిరిగా దానిని ప్రచురించవలెను.

నోటీసు అందిన మీదట ప్రక్రియ.

17. పైన తెలిపిన ఏదేని అట్టి వివాహము జరుపుటకు సమ్మతించిన లేక జరుప దలచిన మతగురువెవరైనను, నోటీసు ఇచ్చినట్టి వ్యక్తిచే లేక అతని తరఫున కోరబడిన మీదటను, వివాహము చేసికొనదలచిన ఉభయులలో ఒకరు ఇందులో ఇటు పిమ్మట కోరబడిన ప్రఖ్యానమును చేసిన మీదటను, అట్టి నోటీసు ఈయబడినదనియు, అట్టి ప్రఖ్యానము చేయబడినదనియు తన సంతకముతో ఒక సర్టిఫికేటును జారీచేయవలెను:

ఈయబడిన నోటీసును మరియు చేయబడిన ప్రఖ్యానమును గురించి సర్టిఫికేటును జారీచేయుట.

మినాయింపు.

అయితే—

(1) అట్టి మతగురువుకు నోటీసు అందిన తరువాత నాలుగు దినములు గడచునంత వరకు అట్టి సర్టిఫికేటును జారీచేయరాదు;

(2) అట్టి సర్టిఫికేటును జారీచేయకుండుటకు తనకు రూఢియైన శాసన సమ్మతమైన ఆటంకమేదియు చూపబడియుండరాదు;

(3) అట్టి సర్టిఫికేటును జారీచేయుట, ఇందులో ఇటు పిమ్మట పేర్కొనబడిన రీతిలో తద్విషయమున ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిచే నిషేధింపబడియుండరాదు.

18. వివాహమును చేసికొనదలచిన వ్యక్తులలో ఒకరు మతగురువు వద్దకు స్వయముగా వచ్చి సత్యనిష్ఠాపూర్వకముగ—

సర్టిఫికేటును జారీచేయుటకు పూర్వము ప్రఖ్యానము.

(ఏ) సదరు వివాహమునకు రక్తసంబంధమైన లేక వివాహ సంబంధమైన ఆటంకము గాని శాసనసమ్మతమైన ఇతర ప్రతిబంధకముగాని ఏదియు లేదని తాను విశ్వసించుచున్నానని,

మరియు పక్షకారులలో ఒకరు గాని ఉభయులుగాని మైనరు, లేక మైనర్లు అయినప్పుడు,

(బీ) ఆ వివాహమునకు శాసనమునుబట్టి అవసరమైన సమ్మతి పొందబడినదని లేక సమ్మతులు పొందబడినవని లేక సందర్భానుసారముగ అట్టి సమ్మతినిచ్చుటకు ప్రాధికారముగల వ్యక్తి ఎవరును భారత దేశములో నివసించుటలేదని—

ప్రఖ్యానమును చేయునంతవరకు 17వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన సర్టిఫికేటును జారీచేయరాదు.

19. ఎవరేని మైనరు యొక్క తండ్రి జీవించియున్నచో, అతడు, లేక తండ్రి మరణించియుండినచో, అట్టి మైనరు యొక్క సంరక్షకుడు, అట్టి సంరక్షకుడు ఎవరును లేనియెడల ఆ మైనరు యొక్క తల్లి ఆ మైనరు వివాహమునకు సమ్మతి నీయవచ్చును;

[illegible] లేక [illegible] యొక్క [illegible]తి.

అట్టి సమ్మతిని ఇచ్చుటకు ప్రాధికారము హొందిన వ్యక్తి ఎవరును భారత దేశములో నివసించకుండిననే తప్ప, ఆ వివాహమునకు అట్టి సమ్మతి ఇందు మూలముగా అవసరమైనదగును.

**సర్టిఫికేటును జారీచేయుటను నోటీసు ద్వారా నిషేధించుటకు అధికారము.**

20. వివాహమునకు 19వ పరిచ్ఛేదము క్రింద ఎవరి సమ్మతి అవసరమో ఆ ప్రతి వ్యక్తి, ఏ మతగురువైనను సర్టిఫికేటును జారీచేయుటకు పూర్వము ఎప్పుడైనను ఆ మతగురువుకు వ్రాతమూలకమైన నోటీసునిచ్చుట ద్వారా ఆ సర్టిఫికేటు జారీని నిషేధించుటకు అతనికి, లేక ఆమెకు ఇందుమూలముగ ప్రాధికారమీయబడినది. అట్లు ప్రాధికారమీయబడిన వ్యక్తి తన పేరును, నివాస స్థలమును మరియు వివాహము చేసికొనదలచిన వ్యక్తులలో ఏ ఒకరితోనైనను తనకు గల ఏ సంబంధము వలన తనకు పైన తెలిపిన రీతిగ అట్లు ప్రాధికారమీయబడినదో ఆ సంబంధమును అట్టి నోటీసులో తన సంతకముతో తెలియజేయవలెను.

**నోటీసు అందిన మీదట ప్రక్రియ.**

21. ఏదేని అట్టి నోటీసు అట్టి మతగురువుకు అందినచో అతడు, సదరు నిషేధమునకు సంబంధించిన విషయమును గూర్చి పరీక్షించి, వివాహమును నిషేధించు వ్యక్తికి అట్లు నిషేధించుటకు శాసనసమ్మతమైన ప్రాధికార మేదియు లేదని తనకు రూఢియగునంతవరకు

లేక సదరు నోటీసు ఇచ్చినట్టి వ్యక్తి దానిని ఉపసంహరించుకొను నంతవరకు

సర్టిఫికేటును జారీ చేయరాదు; సదరు వివాహమును జరుపరాదు.

**మైనరు విషయములో సర్టిఫికేటును జారీచేయుట.**

22. వివాహమును చేసికొనదలచిన వ్యక్తులలో ఏ ఒకరైనను మైనరు అయి నప్పుడు, అట్టి వివాహమునకు 19వ పరిచ్ఛేదము క్రింద ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి సమ్మతి హొందబడినదని మతగురువుకు రూఢికానియెడల అట్టి మతగురువు, వివాహపు నోటీసు తనకు అందిన పిమ్మట పదునాలుగు దినములు గడమునంత వరకు అట్టి సర్టిఫికేటును జారీచేయరాదు.

**భారతీయ క్రైస్తవులకు సర్టిఫికేట్లను జారీచేయుట.**

23. వివాహము చేసికొనబోవు ఎవరేని భారతీయ క్రైస్తవుడు వివాహపు నోటీసును, మతగురువుకు ఇచ్చినప్పుడు లేక 17వ పరిచ్ఛేదము క్రింద అట్టి మత గురువు వద్ద నుండి సర్టిఫికేటు కొరకు దరఖాస్తు చేసినప్పుడు, అట్టి మతగురువు ఆ సర్టిఫికేటును జారీ చేయుటకు పూర్వము, అట్టి భారతీయ క్రైస్తవునకు సందర్భాను సారముగ సదరు నోటీసు, లేక సర్టిఫికేటు యొక్క తాత్పర్య ప్రభావములు తెలియునా లేదా అనుదానిని తెలిసికొనవలెను. తెలియనిచో, అట్టి భారతీయ క్రైస్తవునకు అర్థమగు నట్టి మరొక భాషలోనికి ఆ నోటీసును లేక సర్టిఫికేటును అనువాదము చేయవలెను లేక చేయించవలెను.

**సర్టిఫికేటు ప్రరూపము.**

24. అట్టి మతగురువు జారీచేయు సర్టిఫికెటు, ఈ చట్టమునకు అనుబంధించ బడిన రెండవ అనుసూచిలోగల ప్రరూపములో గాని అదేమాదిరి అర్థమువచ్చు ఇతర విధముగ గాని ఉండవలెను.

**వివాహమును జరుపుట.**

25. మతగురువు సర్టిఫికేటును జారీచేసిన తరువాత, అందులో పేర్కొనబడిన వ్యక్తులకు మతగురువు సబబని తలచునట్టి పద్ధతి లేదా సంస్కారమననుసరించి వివాహమును జరుపవచ్చును:

అయితే, వివాహమును మతగురువు కాక, కనీసము ఇద్దరు సాక్షుల సమక్షమున జరుపవలెను.

**వివాహమును రెండు మాసముల లోపల జరుపనిచో సర్టిఫికేటు ప్రభావశూన్య మైనదగును.**

26. పైన తెలిపిన రీతిగ అట్టి మతగురువు సర్టిఫికేటును జారీచేసిన తేదీకి పిమ్మట రెండు మాసములలోపల వివాహమును జరుపనపుడెల్లను, అట్టి సర్టిఫికేటు మరియు దానిపై చర్యలు ఏవేని ఉన్నయెడల అవి అన్నియు ప్రభావ శూన్యమైనవగును.

మరియు ఏ వ్యక్తియు, పైన తెలిపిన రీతిగ క్రొత్త నోటీసు ఈయబడి, దాని, కొరకై సర్టిఫికేటు జారీ చేయబడునంతవరకు సదరు వివాహమును జరుపుటకు పూను కొనరాదు.

## భాగము – IV

### మతగురువులు జరిపిన వివాహములను రిజిస్టరు చేయుట.

**వివాహములను ఎప్పుడు రిజిస్టరు చేయ వలసియుండును.**

27. ఈ చట్టము యొక్క భాగము V లేక VI క్రింద జరుపబడిన వివాహములు తప్ప, వధూవరులలో ఒకరుగాని ఉభయులుగాని క్రైస్తవ మతమును అవలంబించి యుండినట్టి వారికి భారత దేశములో ఇటు పిమ్మట జరుపబడు వివాహములన్నియు ఇందులో ఇటు పిమ్మట విహితపరచిన రీతిగా రిజిస్టరు చేయబడవలెను.

**ఇంగ్లండు చర్చి యొక్క మతాధికారి జరిపిన వివాహములను రిజిస్టరు చేయుట.**

28. ఇంగ్లండు చర్చి యొక్క మతాధికారి ఎవరైనను వివాహముల రిజిష్టరు నొకదానిని నిర్వహించవలెను, అందులో ఈ చట్టము క్రింద తాను జరుపునట్టి ప్రతి వివాహమును ఈ చట్టమునకు అనుబంధించబడిన మూడవ అనుసూచిలో తెలుపబడిన పట్టికా ప్రరూపము ననుసరించి రిజిస్టరు చేయవలెను.

**ఆర్చిడీకన్‌కి త్రైమాసిక వివరణలు పంపుట.**

29. ఇంగ్లండు చర్చి మతాధికారి ఎవరైనను, తనకు ఏ స్థలములో ఆధ్యాత్మిక బాధ్యత గలదో ఆ స్థలములో జరుపబడిన వివాహములకు సంబంధించిన రిజిస్టరులోని నమోదుల వివరణలను, రెండు ప్రతులలో, తన సంతకముతో అధిప్రమాణీకరించి, తాను ఏ ఆర్చిడీకన్ యొక్క అధికారితకు లోబడియుండునో, లేక ఏ ఆర్చిడికన్ యొక్క అధికార క్షేత్రములో అట్టి స్థలము ఉన్నదో ఆ సంబంధిత రిజిస్ట్రారుకు సంవత్సరానికి నాలుగుసార్లు పంపవలెను.

**వివరణలలోని విషయములు.**

అట్టి త్రైమాసిక వివరణలలో, ప్రతి సంవత్సరములోను వరుసగా జనవరి మొదటి దినము నుండి మార్చి ముప్పది ఒకటవ దినము వరకు, ఏప్రిల్ మొదటి దినము నుండి జూన్ ముప్పదియవ దినము వరకు, జూలై మొదటి దినము నుండి సెప్టెంబరు ముప్పదియవ దినము వరకు మరియు అక్టోబరు మొదటి దినము నుండి డిసెంబరు ముప్పది ఒకటవ దినము వరకు సదరు రిజిస్టరులో గల వివాహముల నమోదులన్నియు యుండవలెను. అవి, పైన నిర్దిష్టపరచబడిన ప్రతి త్రైమాసిక కాలము గడిచినప్పటి నుండి రెండు వారముల లోపల ఆ మతాధికారిచే పంపబడవలెను.

సదరు రిజిస్ట్రారు సదరు వివరణలు అందిన మీదట, దాని నకలు నొకదానినీ, జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు జనరలుకు పంపవలెను.

**రోమ్ చర్చి యొక్క మతాధికారి జరిపిన వివాహములను రిజిస్టరు చేయుట మరియు వివరణలు.**

30. రోమ్ చర్చి మతాధికారి జరిపిన ప్రతి వివాహము, ఆ వివాహము జరుపబడినట్టి డయాసిస్ లేక వికేరియట్‌లో రోమన్ క్యాథలిక్ బిషప్‌చే తద్విషయమున నిర్దేశింపబడిన వ్యక్తిచే మరియు ఆ ప్రరూపముననుసరించి రిజిష్టరు చేయబడవలెను.

మరియు అట్టి వ్యక్తి ప్రతి మూడు మాసముల కొకసారి ఆ క్రితపు మూడు మాసములలో తాను రిజిస్టరు చేసిన వివాహములన్నిటి నమోదులుగల వివరణలను, జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు–జనరలుకు పంపవలెను.

**స్కాట్‌లాండు చర్చి యొక్క [illegible]ధికారి [illegible] వివరణలు**

31. స్కాట్‌లాండు చర్చి మతాధికారి ఎవరైనను వివాహముల రిజిస్టరు నొక దానిని నిర్వహించవలెను. అందులో, ఈ చట్టము క్రింద తాను జరుపునట్టి ప్రతి వివాహమును ఈ చట్టమునకు అనుబంధించబడిన మూడవ అనుసూచిలో తెలుపబడిన పట్టికా ప్రరూపము ననుసరించి రిజిస్టరు చేయవలెను.

మరియు స్కాట్‌లాండు చర్చి యొక్క సీనియరు చాప్లిన్ ద్వారా 29వ పరిచ్ఛేదములో విహితపరచబడిన వివాహములకు సదృశమైన అట్టి వివాహములన్నిటి వివరణలను మూడు మాసముల కొకసారి జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు పంపవలెను.

కొన్ని వివాహములు రెండు ప్రతులలో రిజిస్టరు చేయబడవలసి యుండుట.

32. మతగురువు దీక్షపొంది ఇంగ్లండు చర్చి లేక రోమ్ చర్చి మతాధికారి కానట్టి ఏ వ్యక్తిచేనైనను లేక వివాహములను జరుపుటకు ఈ చట్టము క్రింద లైసెన్సు పొందిన ఏ మతగురువుచేనైనను జరుపబడిన ప్రతి వివాహము, అది జరుపబడిన పిమ్మట వెంటనే ఆ వివాహమును జరుపు వ్యక్తిచే రెండు ప్రతులలో రిజిస్టరు చేయబడవలెను. (అనగా) అందు నిమిత్తము ఈ చట్టమునకు అనుబంధింపబడియున్న నాల్గవ అనుసూచిలో గల ప్రరూపము ననుసరించి తాను నిర్వహించవలసిన వివాహముల రిజిస్టరు పుస్తకములోను మరియు వివాహముల రిజిస్టరు పుస్తకములో మారు ప్రతిగా జోడింపబడియున్న సర్టిఫికేటులోను అని అర్థము.

అట్టి వివాహముల నమోదులు సంతకము చేయబడి సాక్ష్యాంకనము చేయబడవలెను.

33. సర్టిఫికేటు, వివాహముల రిజిస్టరు పుస్తకము - ఈ రెంటిలోను అట్టి వివాహమును గూర్చిన నమోదుపై వివాహమును జరుపు వ్యక్తి, వివాహము చేసికొనిన వ్యక్తులు కూడ సంతకము చేయవలెను. మరియు వివాహమును జరుపు వ్యక్తి కాక వివాహము జరుగు సమయమున అచ్చట ఉన్న విశ్వసనీయులైన ఇద్దరు సాక్షులు సాక్ష్యాంకనము చేయవలెను.

అట్టి ప్రతి నమోదును, పుస్తకములో మొదటి నుండి చివరి వరకు వరుసగా చేయవలెను; సర్టిఫికేటు సంఖ్య వివాహముల రిజిస్టరు పుస్తకములోని నమోదు సంఖ్యతో సరిపోవలెను.

సర్టిఫికెటును వివాహముల రిజిస్ట్రారుకు పంపవలసి యుండుట, దాని నకలును తయారు చేసి రిజిస్ట్రారు-జనరలుకు పంపవలసి యుండుట.

34. వివాహమును జరుపు వ్యక్తి సర్టిఫికేటును తక్షణమే వివాహముల రిజిస్టరు పుస్తకము నుండి వేరుచేసి, ఆ వివాహమును జరిపినప్పటి నుండి ఒక మాసము లోపల ఆ వివాహము ఏ జిల్లాలో జరుపబడినదో ఆ జిల్లా రిజిస్ట్రారుకు లేక అచ్చట ఒకరికన్న ఎక్కువ మంది రిజిస్ట్రారులు ఉన్నచో, సీనియరు వివాహ రిజిస్ట్రారుకు పంపవలెను.

ఆ సర్టిఫికేటు అందిన మీదట అతడు అందు నిమిత్తమై తాను నిర్వహించు పుస్తకములోనికి దానిని ఎత్తి వ్రాయించవలెను.

తనకు ఒక మాసములో అందిన అన్ని సర్టిఫికేట్లను ఇందు ఇటు పిమ్మట కోరబడునట్టి సంఖ్య వేసి, సంతకము, లేక పొడి సంతకమును చేసి జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు పంపవలెను.

సర్టిఫికెట్ల నకళ్లను నమోదుచేసి వాటికి వరుస సంఖ్యను వేయ వలెను.

35. అట్టి నకళ్లను సదరు పుస్తకములో మొదటి నుండి చివరి వరకు వరుసగా నమోదు చేయవలెను. ప్రతి సర్టిఫికేటు తనకు అందిన క్రమమునుబట్టి సదరు పుస్తకములోని సదరు నకలు నమోదు యొక్క సంఖ్యను సూచించుచు వివాహ రిజిస్ట్రారు చేయు నమోదు యొక్క సంఖ్యను కూడా ఎత్తి వ్రాయబడిన సర్టిఫికేటు సంఖ్యతో పాటు అట్టి నకళ్లలో చూపవలెను.

రిజిస్ట్రారు నమోదు సంఖ్యను సర్టిఫికెటులో వేసి దానిని రిజిస్ట్రారు-జనరలుకు పంప వలసియుండుట.

36. వివాహ రిజిస్ట్రారు, పుస్తకములోని నకలు యొక్క నమోదు సంఖ్యను సర్టిఫికేటులో కూడ వేసి తన సంతకము గాని పొడి సంతకము గాని చేయవలెను. ప్రతి మాసాంతమున దానిని జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు పంపవలెను.

37. భారతీయ క్రైస్తవుల మధ్య ఏదేని వివాహమును 5వ పరిచ్ఛేదము యొక్క ఖండములు (1) (2) లేక (3)లలో పేర్కొనబడినట్టి ఎవరేని వ్యక్తి, మతాధికారి, లేక మతగురువు జరిపినప్పుడు దానిని జరిపిన వ్యక్తి, 28 నుండి 36 వరకు (రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదములలో నిబంధన చేయబడిన రీతిలో చర్య తీసికొనుటకు బదులుగా ఈ వివాహమును ప్రత్యేక రిజిష్టరు పుస్తకములో రిజిష్టరు చేయవలెను. మరియు అది పూర్తియగునంతవరకు దానిని భద్రముగా నుంచవలెను లేక సదరు పుస్తకము పూర్తియగుటకు పూర్వము వివాహము ఏ జిల్లాలో జరుపబడినదో ఆ జిల్లా నుండి అతడు వెళ్లిపోయినచో, సదరు జిల్లాలో తన కర్తవ్యములను చేపట్టు ఉత్తరాధికారికి దానిని అప్పగించవలెను.

5వ పరిచ్ఛేదము యొక్క ఖండములు (1), (2) మరియు (3) లలో పేర్కొనబడిన వ్యక్తులు భారతీయ క్రైస్తవుల మధ్య జరిగిన వివాహములను రిజిస్టరు చేయుట.

పుస్తకము పూర్తియైనపుడు అది ఎవరి అధీనములో ఉన్నదో వారెవరైనను, దానిని ఆ జిల్లా వివాహ రిజిస్ట్రారుకు పంపవలెను, లేక అచ్చట ఒకరికన్న ఎక్కువ మంది వివాహ రిజిస్ట్రారులు ఉన్నచో, సీనియరు వివాహ రిజిస్ట్రారుకు పంపవలెను. అతడు దానిని జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు పంపవలెను. ఆ రిజిస్ట్రారు-జనరలు దానిని తన కార్యాలయపు రికార్డులతో పాటు ఉంచవలెను.

రిజిస్టరు పుస్తకము యొక్క అభిరక్ష; దాని వ్యవస్థ.

## భాగము - V

### వివాహ రిజిస్ట్రారుచే లేక అతని సమక్షమున జరుపబడిన వివాహములు.

38. వివాహ రిజిస్ట్రారుచే లేక అతని సమక్షమున వివాహము చేయించుకొన దలచినప్పుడు, అట్టి వివాహ పక్షకారులలో ఒకరు, ఈ చట్టమునకు అనుబంధింపబడిన మొదటి అనుసూచిలోగల ప్రరూపములోగాని అదే అర్థము వచ్చు యితర విధముగా గాని పక్షకారులు నివసించుచున్న జిల్లాయొక్క ఏ వివాహ రిజిస్ట్రారుకైనను వ్రాత మూలకముగా నోటీసునీయవలెను.

వివాహ రిజిస్ట్రారు సమక్షమున చేసికొనదలచిన వివాహమును గురించిన నోటీసు.

లేక, పక్షకారులు వేరువేరు జిల్లాలలో నివసించుచున్నచో ఆయా జిల్లాల వివాహ రిజిస్ట్రారులకు అట్టి నోటీసును ఈయవలెను;

ఆ నోటీసులో, వివాహము చేసికొనదలచిన పక్షకారులలో ప్రతి ఒక్కరి పేరును, ఇంటి పేరును, వృత్తినైనె, లేక స్థితిని వారిలో ప్రతి ఒక్కరి నివాస స్థానమును ప్రతి ఒక్కరు అచట నివసించిన కాలావధిని మరియు వివాహము జరుపబడవలసిన స్థలమును పేర్కొనవలెను:

అయితే, వివాహ పక్షకారులలో ఏ ఒక్కరైనను నోటీసులో పేర్కొనబడిన స్థలములో ఒక మాసముకన్న ఎక్కువ కాలము నివసించియున్నచో, తాను (అతడు లేక ఆమె) ఒక మాసము మరియు అంతకు మించి అచ్చట నివసించెనని ఆ నోటీసులో తెలుపవచ్చును.

39. ప్రతి వివాహ రిజిస్ట్రారు, ఏదేని అట్టి నోటీసు అందిన మీదట తన కార్యాలయములో స్పష్టముగా కాన్పించు ఏదో ఒక చోట దాని నకలు నొకదానిని అంటింపజేయవలెను.

నోటీసును ప్రచురించుట.

వివాహమును చేసికొనదలచిన పక్షకారులలో ఒకరు మైనరుగా ఉన్నప్పుడు, ప్రతి వివాహ రిజిస్ట్రారు, అట్టి వివాహమును గూర్చిన నోటీసు తనకు అందిన పిమ్మట, ఇరువది నాల్గుగు గంటల లోపల తపాల ద్వారా గాని అన్యథా గాని అట్టి నోటీసు నకలు నొకదానిని ఆ జిల్లాలో ఇతర వివాహముల రిజిస్ట్రారులు (ఎవరేని ఉన్నచో) వారిలో ప్రతి ఒక్కరికి పంపవలెను. వారు తమ తమ కార్యాలయములలో స్పష్టముగా కాన్పించు ఏదో ఒక చోట దానిని అదే రీతిగా అంటింపజేయవలెను.

నోటీసును ఫైలు చేయవలెను, దాని నకలును వివాహముల నోటీసు పుస్తకములో నమోదు చేయవలెను.

40. వివాహ రిజిస్ట్రారు, అట్టి నోటీసులన్నిటిని, ఫైలు చేసి, తన కార్యాలయపు రికార్డులతోపాటు ఉంచవలెను.

అట్టి నోటీసులన్నింటి సరియైన నకళ్లను, అందు నిమిత్తము రాజ్య ప్రభుత్వము తనకు అందజేయు "వివాహ నోటీసు పుస్తకము" అను పుస్తకములో కూడ తక్షణమే నమోదు చేయవలెను.

వివాహ నోటీసు పుస్తకమును, యుక్తమైన అన్ని వేళలలో దానిని తనిఖీ చేయ గోరు వ్యక్తులందరకు ఫీజు లేకుండ అందుబాటులో ఉంచవలెను.

ఈయబడిన నోటీసు యొక్కయు, చేయబడిన ప్రమాణము యొక్కయు సర్టిఫికెటు.

41. నోటీసు ఇచ్చిన పక్షకారు ఇందులో ఇటు పిమ్మట పేర్కొనబడు సర్టిఫికేటును జారీ చేయవలెనని వివాహ రిజిస్ట్రారును కోరినచో, వివాహమును చేసికొన దలచిన పక్షకారులలో ఒకరు ఇందు ఇటు పిమ్మట కోరబడినట్లుగ ప్రమాణము చేసినచో వివాహ రిజిస్ట్రారు అట్టి నోటీసు ఈయబడినదనియు మరియు అట్టి ప్రమాణము చేయబడినదనియు సర్టిఫికేటుపై సంతకముచేసి జారీచేయవలెను:

వినాయింపు.

అయితే—

అట్టి సర్టిఫికేటును జారీ చేయకుండుటకు తనకు రూఢియైన శాసన సమ్మతమైన ఆటంకమేదియు చూపబడియుండరాదు;

అట్టి సర్టిఫికేటును జారీచేయుట, ఇందులో ఇటు పిమ్మట పేర్కొనబడిన రీతిలో ఈ చట్టము ద్వారా తద్విషయమున ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిచే నిషేధింపబడి యుండరాదు;

నోటీసు అందిన పిమ్మట నాలుగు దినములు గడచియుండవలెను; అంతేకాకుండ

వివాహము చేసికొనదలచిన పక్షకారులలో ఒకరు మైనరు అని, అట్టి ప్రమాణమునుబట్టి కాన్పించినచో ఆ నోటీసును నమోదు చేసిన పిమ్మట పదునాలుగు దినములు గడచియుండవలెను.

సర్టిఫికెటు జారీచేయబడుటకు పూర్వము ప్రమాణము చేయవలసి యుండుట.

42. వివాహము చేసికొనదలచిన పక్షకారులలో ఒకరు ఏ వివాహ రిజిస్ట్రారు వద్దకైనను స్వయముగా వచ్చి—

(ఏ) సదరు వివాహమునకు రక్త సంబంధమైన లేక వివాహ సంబంధమైన ఆటంకము గాని శాసన సమ్మతమైన ప్రతిబంధకముగాని ఏదియు లేదని తాను విశ్వసించుచున్నానని,

(బీ) ఉభయ పక్షకారులకు లేదా (వారు వేరు వేరు వివాహ రిజిస్ట్రారుల జిల్లాలలో నివసించుచుండినయెడల) ప్రమాణము చేయు పక్షకారుకు అట్టి వివాహ రిజిస్ట్రారు యొక్క జిల్లాలో సాధారణ నివాస స్థానము ఉండెడిదని ,

మరియు పక్షకారులలో ఎవరేని ఒకరు గాని, ప్రతి ఒక్కరు గాని మైనరుగా ఉన్నయెడల,

(సీ) ఆ వివాహమునకు శాసనము క్రింద అవసరమైన సమ్మతి పొందబడినదని లేక సమ్మతులు పొందబడినవని లేక సందర్భానుసారముగ అట్టి సమ్మతినిచ్చుటకు ప్రాధికారముగల వ్యక్తి ఎవరును భారత దేశములో నివసించుటలేదని

ప్రమాణము చేయునంతవరకు 41వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన సర్టిఫికేటును అట్టి వివాహ రిజిస్ట్రారు జారీచేయరాదు.

43. వివాహము చేసికొనదలచిన పక్షకారులలో ఒకరు మైనర్యైయుండి, అట్టి పక్షకారులు ఉభయులు కలకత్తా, మద్రాసు బొంబాయి పట్టణములలో దేనియందైనను ఆ సమయమున నివసించుచుండి పైన తెల్పబడినట్లుగ అట్టి నోటీసు నమోదైన పిమ్మట పదునాలుగు దినముల లోపున వివాహము చేసికొనదలచినపుడు, వారు, వివాహపు నోటీసు ఏ వివాహ రిజిస్ట్రారుకు ఈయబడినదో ఆ వివాహ రిజిస్ట్రారుకు, 41వ పరిచ్ఛేదము క్రింద అవసరమైన సదరు పదునాలుగు దినములు గడువక పూర్వము సర్టిఫికేటును జారీ చేయుటకు ఆదేశించుచు ఉత్తరువు నీయవలెనని ఉన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి అర్జీ ద్వారా దరఖాస్తు చేయవచ్చును.

పదునాలుగు దినముల లోపున సర్టిఫికేటును జారీచేయ వలెనని ఉత్తరువు నిచ్చుటకు ఉన్నత న్యాయ స్థానమునకు అర్జీ.

తగిన కారణము చూపబడిన మీదట సదరు న్యాయమూర్తి తన వివేచనాను సారము, అట్లు అవసరమైన పదునాలుగు దినములు గడువక పూర్వమే, సదరు ఉత్తరువులో పేర్కొనబడు ఏ సమయముననైనను సర్టిఫికేటును జారీచేయవలసినదిగ ఆ వివాహ రిజిస్ట్రారును ఆదేశించుచు ఉత్తరువును ఈయవచ్చును.

అర్జీపై ఉత్తరువు.

సదరు వివాహ రిజిస్ట్రారు, సదరు ఉత్తరువు అందిన మీదట తదనుసారముగా తన సర్టిఫికేటును జారీ చేయవలెను.

44. వివాహ పక్షకారులలో ఏ ఒక్కరైనను మైనరుగా ఉండగా ఈ భాగము క్రింద జరిగెడు ప్రతి యొక వివాహమునకు 19వ పరిచ్ఛేదము యొక్క నిబంధనలు వర్తించును;

తండ్రి, లేక సంరక్షకుని సమ్మతి.

అట్టి వివాహమునకు ఆ పరిచ్ఛేదము క్రింద ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి, అట్టి సర్టిఫికేటు జారీచేయబడుటకు పూర్వము ఎప్పుడైనను, వివాహ నోటీసు పుస్తకములో అట్టి వివాహము చేసికొనదలచిన నోటీసును గురించిన నమోదుకు ఎదురుగ "నిషేధించడమైనది" అను మాటను వ్రాయుట ద్వారాను, తన పేరును, నివాస స్థలమును మరియు వివాహ పక్షకారులలో ఏ ఒకరితోనైనను తనకుగల ఏ సంబంధము వలన అట్లు చేయుటకు తనకు ప్రాధికారము కలిగినదో ఆ సంబంధమును గురించియు వ్రాసి సంతకము చేయుట ద్వారాను, వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును జారీ చేయరాదను అభ్యంతరమును తెలియజేయవచ్చును.

సర్టిఫికేటు జారీచేయ బడుటకు అభ్యంతరము కలదనితెలుపుట.

అట్లు అభ్యంతరము తెలియచేయబడినప్పుడు, వివాహ రిజిస్ట్రారు ఆ అభ్యంతరమునకు సంబంధించిన విషయమును గూర్చి పరీక్షచేసి, సదరు వివాహమునకు సర్టిఫికేటును జారీ చేయుటకు అట్టి అభ్యంతరము అడ్డుకాజాలదని తనకు రూఢియగు నంతవరకు, లేక అభ్యంతరము తెలిపినట్టి వ్యక్తి దానిని ఉపసంహరించుకొనునంత వరకు సర్టిఫికేటును జారీ చేయరాదు.

అభ్యంతరము యొక్క ప్రభావము.

45. ఏదేని వివాహమునకు ఈ భాగము క్రింద ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి మతిస్థిమితము లేనివాడైనచో,

లేక (తండ్రి కాక) ఎవరేని అట్టి వ్యక్తి న్యాయమైన కారణమేదియు లేకుండ వివాహమునకు తన సమ్మతిని ఈయనిచో,

వివాహము చేసికొనదలచిన పక్షకారులు, వివాహమునకు ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి కలకత్తా, మద్రాసు, బొంబాయి పట్టణములలో దేనియందైనను నివసించుచున్నచో, ఆ ఉన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి, లేక అతడు సదరు పట్టణములలో దేనియందును నివసించుచుండనిచో జిల్లా న్యాయాధీశునకు అర్జీ ద్వారా దరఖాస్తు చేయవచ్చును!

వివాహమునకు ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి ఉన్మత్తు డైనయెడల, లేక సమ్మతిని అనుచితముగా ఈయనియెడల అర్జీ.

మరియు, ఉన్నత న్యాయస్థానపు సదరు న్యాయమూర్తి గాని, సందర్భాను సారముగ సదరు జిల్లా న్యాయాధీశుడుగాని అర్జీలోని విషయములను సంక్షిప్తముగ పరీక్ష చేయవచ్చును;

ప్రక్రియ

మరియు, అట్లు పరీక్ష చేయబడిన మీదట ఆ వివాహము సరియైనదేనని తోచినచో, ఉన్నత న్యాయస్థానపు ఆ న్యాయమూర్తిగాని సందర్భానుసారముగ జిల్లా న్యాయాధీశుడుగాని, ఆ వివాహమును సరియైన వివాహమని ప్రఖ్యానించవచ్చును.

ఆ వివాహమునకు ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి సమ్మతించియుండిన ఎట్లో అట్లే సదరు ప్రఖ్యానమునకు ప్రభావము ఉండును;

మరియు అతడు, వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును జారీచేయుటను నిషేధించియుండినచో, అట్టి సర్టిఫికేటును జారీచేయవలెను. ఆ వివాహమునకు సంబంధించి, అట్టి సర్టిఫికేటును జారీచేయుట నిషేధించబడకుండిన ఈ భాగము క్రింద ఆ వివాహమును గురించి ఏ చర్యలు తీసికొనవచ్చునో ఆ చర్యలను తీసికొనవచ్చును.

వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును ఇచ్చుటకు నిరాకరించి నప్పుడు అర్జీ.

46. వివాహ రిజిస్ట్రారు ఈ భాగము క్రింద సర్టిఫికేటును జారీచేయుటకు, నిరాకరించినపుడెల్లను, వివాహమును చేసికొనదలచిన పక్షకారులిరువురిలో ఏ ఒకరైనను అట్టి రిజిస్ట్రారు యొక్క జిల్లా కలకత్తా, మద్రాసు, బొంబాయి పట్టణములలో దేనియందైనను ఉన్నయెడల, ఆ ఉన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి, లేక అట్టి జిల్లా సదరు పట్టణములలో దేనియందును లేనిచో, ఆ జిల్లా న్యాయాధీశునకు అర్జీ ద్వారా దరఖాస్తు చేయవచ్చును.

అర్జీపై ప్రక్రియ.

ఉన్నత న్యాయస్థానపు సదరు న్యాయమూర్తిగాని సందర్భానుసారముగ జిల్లా న్యాయాధీశుడుగాని, అర్జీలోని విషయములను సంక్షిప్తముగ పరీక్ష చేయవచ్చును. మరియు దానిపై నిర్ణయము చేయవలెను.

ఉన్నత న్యాయస్థానపు అట్టి న్యాయమూర్తి యొక్క లేక సందర్భానుసారముగ జిల్లా న్యాయాధీశుని యొక్క నిర్ణయము అంతిమమైనదై యుండును. మరియు సర్టిఫికేటును జారీచేయుట కొరకు మొట్టమొదట ఏ వివాహ రిజిస్ట్రారుకు దరఖాస్తు చేయబడినదో ఆ వివాహ రిజిస్ట్రారు తదనుసారముగ నడచుకొనవలెను.

47. (ఇండియా లోని దేశీయ రాజ్యములోని వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును నిరాకరించినప్పుడు అర్జీ) అ.ఉ. 1950 ద్వారా రద్దు చేయబడినది.

నిషేధించు వ్యక్తికి గల ప్రాధికారమును రిజిస్ట్రారు శంకించి నప్పుడు అర్జీ.

48. సర్టిఫికేటును జారీ చేయుటను నిషేధించు వ్యక్తికి అట్లు నిషేధించుటకు శాసనరీత్యా ప్రాధికారము కలదని 44వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద వ్యవహరించు వివాహ రిజిస్ట్రారుకు రూఢికానపుడెల్లను, సదరు వివాహ రిజిస్ట్రారు తన జిల్లా కలకత్తా, మద్రాసు, బొంబాయి పట్టణములలో దేనియందైనను ఉన్నయెడల ఆ ఉన్నత న్యాయస్థానపు న్యాయమూర్తికి లేక ఆ జిల్లా సదరు పట్టణములలో దేనియందైనను లేనిచో జిల్లా న్యాయాధీశునకు అర్జీ ద్వారా దరఖాస్తు చేయవలెను.

అర్జీపై ప్రక్రియ.

సదరు అర్జీలో కేసు పరిస్థితులన్నిటిని తెలియచేసి, దానికి సంబంధించి ఉత్తరువును మరియు ఆదేశమును ఈయవలసినదిగ న్యాయస్థానమును ప్రార్థించవలెను.

మరియు ఉన్నత న్యాయస్థానపు సదరు న్యాయమూర్తిగాని సందర్భానుసారముగ ఆ జిల్లా న్యాయాధీశుడుగాని అర్జీలోని విషయములను గురించియు, కేసు పరిస్థితులను గురించియు పరీక్షించవలెను,

మరియు అట్లు పరీక్ష చేసినమీదట, అట్టి సర్టిఫికేటును జారీచేయుటను నిషేధించు వ్యక్తికి అట్లు నిషేధించుటకు శాసనరీత్యా ప్రాధికారము లేదని కాన్పించిన యెడల, అట్టి వ్యక్తికి పైన తెల్పిన విధముగా ప్రాధికారములేదని ఉన్నత న్యాయస్థానపు అట్టి న్యాయమూర్తిగాని,సందర్భానుసారముగ జిల్లాన్యాయాధీశుడుగాని ప్రఖ్యానించవలెను.

అందుమీదట ఆ సర్టిఫికేటును జారీచేయవలెను, మరియు అట్టి వివాహమునకు సంబంధించి సర్టిఫికేటును జారీచేయుట నిషేధింపబడనియెడల ఎట్లో అట్లు చర్య తీసికొనవచ్చును.

x x x x x x x

49. 44వ పరిచ్ఛేదము క్రింద వివాహ రిజిస్ట్రారు గాని 45వ పరిచ్ఛేదము, లేక 46వ పరిచ్ఛేదము క్రింద ఉన్నత న్యాయస్థానపు న్యాయమూర్తిగాని లేక జిల్లా న్యాయాధీశుడు గాని నిరర్థకమైనవనియు, అవి సర్టిఫికేటును జారీ చేయుటను ఆటంక పరచునట్టివి కావనియు ప్రఖ్యానించు ఆధారములపై ఈ భాగము క్రింద వివాహ రిజిస్ట్రారుకు ఏదేని సర్టిఫికేటును జారీ చేయరాదని తన అభ్యంతరము తెలియజేయు ప్రతివ్యక్తియు దానికి సంబంధించిన చర్యలన్నిటి ఖర్చులను, నష్టపరిహారమును చెల్లించ వలసియుండును వాటిని ఎవరి వివాహమును జరుపరాదని అట్టి అభ్యంతరము తెలియ జేయబడినదో ఆ వ్యక్తి దావా ద్వారా వసూలు చేసుకొనవచ్చును. సర్టిఫికేటును జారీచేయరాదని నిరర్థకమైన అభ్యంతరము తెలిపినందులకు దాయిత్వము.

50. 41వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద వివాహ రిజిస్ట్రారు జారీచేయు సర్టిఫికేటు, ఈ చట్టమునకు అనుబంధించబడిన రెండవ అనుసూచిలోగల ప్రరూపములో గాని ఆ అర్థము వచ్చు ఇతర విధముగ గాని ఉండవలెను, సర్టిఫికేటు ప్రరూపము.

మరియు రాజ్యప్రభుత్వము ప్రతి వివాహ రిజిస్ట్రారుకు చాలినన్ని సర్టిఫికేటు ప్రరూపములను అందజేయవలెను.

51. వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును జారీచేసిన పిమ్మట, సర్టిఫికేటును జారీచేసిన పిమ్మట వివాహమును జరుపుట.

లేక, వేరు వేరు జిల్లాల వివాహరిజిస్ట్రార్లకు ఈ చట్టము క్రింద నోటీసు ఈయబడవలసియున్నయెడల, ఆయా జిల్లాల వివాహ రిజిస్ట్రార్లు సర్టిఫికేట్లను జారీ చేసిన పిమ్మట,

అట్టి సర్టిఫికేటులో లేక సర్టిఫికెట్లలో వివరింపబడిన పక్షకారుల వివాహమునకు శాసనపరమైన ఆటంకము ఏదియు లేనిచో, తమకు ఆ(?) (?)కారయోగ్యమైన వైవాహిక పద్ధతులను, సంస్కారముల ననుసరించి వారి వివాహము జరుపబడవచ్చును.

కాని, అట్టి ప్రతి వివాహమును (పైన తెల్పబడినట్టి సర్టిఫికేటును లేక సర్టిఫికేట్లను ఒక వివాహ రిజిస్ట్రారుకు ఇచ్చి) అతని సమక్షముననుు, మరి ఇద్దరు లేక అంతకెక్కువ మంది విశ్వసనీయులైన సాక్షుల సమక్షముననుు జరుపవలెను.

వివాహ సంస్కారము యొక్క ఏదో ఒక దశలో పక్షకారులలో ప్రతి ఒక్కరు ఈ క్రింది విధముగ లేక అదే అర్థము వచ్చు ఇతర విధముగా ప్రఖ్యానించవలెను:—

"ఏ.బీ. అను నేను సీ. డీ. ని వివాహము చేసికొనుటకు శాసనపరమైన ఆటంకము ఏదియు ఉన్నట్లు నాకు తెలియదని సత్యనిష్ఠాపూర్వకముగా ప్రఖ్యానించు చున్నాను."

మరియు పక్షకారులలో ప్రతి ఒకరు మరొకరితో ఈ క్రింది విధముగ లేక అదే అర్థము వచ్చు విధముగ చెప్పవలెను:—

"ఏ.బీ. అను నేను సీ. డీ. అను నిన్ను శాసన సమ్మతముగ వివాహము చేసికొనిన భార్యగా— (లేక భర్తగా) స్వీకరించుచున్నాను. ఇచ్చట ఉన్న ఈ వ్యక్తులను ఇందుకు సాక్షులుగ ఉండమని కోరుచున్నాను."

*నోటీసు ఇచ్చిన పిమ్మట రెండు మాసముల లోపల వివాహము కానప్పుడు క్రొత్త నోటీసు ఈయవలసి యుండుట.*

52. 40వ పరిచ్ఛేదము ద్వారా కోరబడినట్లుగ, వివాహ రిజిస్ట్రారు నోటీసు నకలును నమోదు చేసిన పిమ్మట రెండు మాసముల లోపల వివాహము జరుగనప్పుడెల్లను నోటీసు మరియు దానిపై జారీ చేయబడిన సర్టిఫికేటు ఏదైన ఉన్నదో అది మరియు దానిపై తీసికొనిన ఇతర చర్యలన్నియు ప్రభావశూన్యమైనవగును;

మరియు పైన చెప్పబడిన సమయమునను, ఆ రీతిలోను క్రొత్త నోటీసు ఈయబడి, అది నమోదుచేయబడి, దానిని గురించి సర్టిఫికేటు ఈయబడునంతవరకు ఏ వ్యక్తియు వివాహమును జరుపరాదు. ఏ వివాహ రిజిస్ట్రారు దానిని నమోదుచేయరాదు.

*రిజిస్టరు చేయవలసిన వివరములను వివాహ రిజిస్ట్రారు అడుగవచ్చును.*

53. ఈ భాగము క్రింద ఎవరి సమక్షమున వివాహము జరుపబడినదో ఆ వివాహ రిజిస్ట్రారు వివాహము చేసికొనబోవు వ్యక్తులను అట్టి వివాహమునకు సంబంధించి రిజిష్టరు చేయవలసియున్న ఆయా వివరములను అడుగవచ్చును.

*భాగము V క్రింద జరుపబడిన వివాహములను రిజిస్టరు చేయుట.*

54. ఈ భాగము క్రింద ఏదేని వివాహమును జరిపిన పిమ్మట, ఆ వివాహము జరుగునప్పుడు అచ్చట ఉన్న వివాహ రిజిస్ట్రారు, తక్షణమే వివాహమును రెండు ప్రతులలో రిజిష్టరు చేయవలెను. అనగా, ఈ చట్టమునకు అనుబంధించబడిన నాల్గవ అనుసూచిలోని ప్రరూపమునననుసరించి వివాహముల రిజిస్టరు పుస్తకములోను, వివాహముల రిజిస్టరు పుస్తకములో మారుప్రతిగ జతచేయబడిన సర్టిఫికేటులోను కూడ అని అర్థము.

సర్టిఫికేటు, వివాహముల రిజిస్టరు పుస్తకము-రెంటిలోను, అట్టి వివాహపు నమోదు, వివాహము ఎవరిచే లేక ఎవరి సమక్షమున జరుపబడినదో అట్టి వ్యక్తి ఎవరేని ఉన్నచో ఆ వ్యక్తిచే మరియు అట్టి వివాహము జరుగునప్పుడు హాజరైఉన్న వివాహ రిజిస్ట్రారుచే అది అతనిచే జరుపబడినను లేక జరుపబడకున్నను మరియు వివాహము చేసికొనిన పక్షకారులచే కూడ సంతకము చేయబడవలెను. వివాహ రిజిస్ట్రారు మరియు వివాహమును జరుపు వ్యక్తి కాకుండ, విశ్వసనీయులైన ఇద్దరు సాక్షులచే అది సాక్ష్యాంకనము చేయబడవలెను.

అట్టి నమోదులను పుస్తకములో మొదటి నుండి చివరి వరకు వరుసగా చేయవలెను. సర్టిఫికేటు సంఖ్య వివాహముల రిజిస్టరు పుస్తకములోని నమోదు సంఖ్యతో సరిపోవలెను.

*సర్టిఫికేట్లను మాసమున కొక సారి రిజిస్ట్రారు-జనరలుకు పంపవలసియుండుట.*

55. వివాహ రిజిస్ట్రారు తక్షణమే, వివాహముల రిజిస్టరు పుస్తకము నుండి సర్టిఫికేటును వేరుచేసి, దానిని ప్రతి మాసాంతమున జనన మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు పంపవలెను.

*రిజిస్టరు పుస్తకము యొక్క అభిరక్ష.*

వివాహ రిజిస్ట్రారు, సదరు రిజిస్టరు పుస్తకమును, అది పూర్తియగునంత వరకు భద్రముగ నుంచవలెను. అప్పుడు దానిని జనన, మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు - జనరలుకు అతని కార్యాలయములోని రికార్డులతోపాటు ఉంచుటకై పంపవలెను.

56. (ఇండియా లోని దేశీయ రాజ్యములలోని రిజిస్ట్రారులు ఏ అధికారులకు సర్టిఫికేట్లను పంపవలెనో ఆ అధికారులు) అ. ఉ. 1950 ద్వారా రద్దు చేయబడినది.

*నోటీసు మరియు సర్టిఫికేటు భారతీయ క్రైస్తవులకు అర్థమైనవోలేవో రిజిస్ట్రారులు తెలిసికొనవలసి యుండుట.*

57. వివాహమును చేసికొనబోవు ఎవరేని భారతీయ క్రైస్తవుడు, వివాహపు నోటీసును ఇచ్చినప్పుడు లేక వివాహ రిజిస్ట్రారు నుండి సర్టిఫికేటు కొరకు దరఖాస్తు చేసినప్పుడు, అట్టి వివాహ రిజిస్ట్రారు, సదరు భారతీయ క్రైస్తవుడు ఆంగ్ల భాషను అర్థము చేసికొనగలడో లేదో తెలిసికొనవలెను. అతడు అర్థము చేసికొనజాలనిచో, వివాహ రిజిస్ట్రారు, అట్టి భారతీయ క్రైస్తవునకు, అర్థమగునట్టి భాషలోనికి, అట్టి నోటీసును లేక సర్టిఫికేటును లేక సందర్భానుసారముగ రెంటిని అనువాదము చేయవలెను లేక అనువాదము చేయించవలెను;

లేక భారతీయ క్రైస్తవుడు సదరు నోటీసు మరియు సర్టిఫికేటు యొక్క తాత్పర్య ప్రభావములను గ్రహించినాడా లేదా అని వివాహ రిజిస్ట్రారు అన్యథా తెలిసికొనవలెను.

ప్రమాణములను భారతీయ క్రైస్తవులు అర్థము చేసికొనునట్లు చేయుట.

58. ఎవరేని భారతీయ క్రైస్తవుడు ఈ భాగములోని నిబంధనల క్రింద వివాహము చేసికొనినప్పుడు, వివాహమును జరుపు వ్యక్తి, అట్టి భారతీయ క్రైస్తవుడు ఆంగ్ల భాషను అర్థము చేసికొనగలడో లేదో తెలిసికొనవలెను. అతడు అర్థము చేసికొనజాలనిచో, వివాహమును జరుపు వ్యక్తి వివాహము జరుగు సమయమున, ఈ చట్టపు నిబంధనల ననుసరించి అట్టి వివాహ సమయమున చెప్పు మాటలను ఆ భారతీయ క్రైస్తవుడు అర్థము చేసికొనునట్టి భాషలోనికి అనువాదము చేయవలెను లేక అనువాదము చేయించవలెను.

భారతీయ క్రైస్తవుల మధ్య జరుగు వివాహములను రిజిస్టరు చేయుట.

59. ఈ భాగము క్రింద భారతీయ క్రైస్తవుల మధ్య జరుగు వివాహములను, 37వ పరిచ్ఛేదములో పొందుపరచబడిన నియమావళికి (అవి వర్తించునంత మేరకు) అనుగుణముగా రిజిష్టరు చేయవలెనేగాని అన్యథా చేయరాదు.

## భాగము - VI

### భారతీయ క్రైస్తవుల వివాహము.

భారతీయ క్రైస్తవుల వివాహములను గురించిన సర్టిఫికేట్లను ఏ షరతులపై ఈయవచ్చును.

60. సర్టిఫికేటుకై దరఖాస్తు చేయు భారతీయ క్రైస్తవుల మధ్య జరుగు ప్రతి వివాహమును గురించి భాగము III క్రింద కోరబడిన ప్రారంభిక నోటీసు లేకుండ ఈ భాగము క్రింద, ఈ క్రింది షరతులు నెరవేరినచో సర్టిఫికేటును ఈయవలెనేగాని అన్యథా ఈయరాదు.

(1) వివాహము చేసికొనదలచిన పురుషుని వయస్సు, ఇరువది ఒక్క సంవత్సరముల లోపు ఉండరాదు; వివాహము చేసికొనదలచిన స్త్రీ వయస్సు పదునెనిమిది సంవత్సరముల లోపు ఉండరాదు.

(2) వివాహము చేసికొనదలచిన వ్యక్తులలో ఎవరికిని జీవించియున్న భార్యగాని భర్తగాని ఉండరాదు.

(3) 9వ పరిచ్ఛేదము క్రింద లైసెన్సు పొందిన వ్యక్తి సమక్షమునను, అట్టి వ్యక్తికాక విశ్వసనీయులైన కనీసము ఇద్దరు సాక్షుల సమక్షమునను పక్షకారులు ఒకరు మరొకరితో ఈ క్రింది విధముగా లేక అదే అర్థము వచ్చు విధముగ చెప్పవలెను:- "ఏ.బీ. అను నేను సర్వశక్తివంతుడైన భగవంతుని సమక్షమునను, ప్రభువగు జీసెస్ క్రైస్తు పేరను సీ.డీ. అను నిన్ను శాసన సమ్మతముగ వివాహము చేసికొనిన భార్యగా లేక భర్తగా స్వీకరించుచున్నాను ఇచ్చటఉన్న ఈ వ్యక్తులను ఇందుకు సాక్షులుగా ఉండమని కోరుచున్నాను."

సర్టిఫికేటును ఇచ్చుట.

61. ఈ భాగము క్రింద జరుపబడిన ఏదేని వివాహము విషయమున, 60వ పరిచ్ఛేదములో విహితపరచిన షరతులు నెరవేర్చబడినప్పుడు పైన తెల్పబడినట్లుగా లైసెన్సు పొందిన ఏ వ్యక్తి సమక్షమున సదరు ప్రమాణము చేయబడినదో, ఆ వ్యక్తి అట్టి వివాహ పక్షకారులలో ఏ ఒకరి దరఖాస్తుపైనన్నైనను, నాలుగు అణాల ఫీజు చెల్లించిన మీదట వివాహ సర్టిఫికేటును ఈయవలెను.

లైసెన్సును పొందినట్టి వ్యక్తి సర్టిఫికేటులో సంతకము చేయవలెను, అట్టి వివాహపు శాసనమాన్యతను గురించిన ప్రశ్న ఉత్పన్నమైన ఏ దావాలోనైనను ఆ వివాహము జరిగినదనుటకు నిశ్చాయకమైన రుజువుగా ఆ సర్టిఫికేటును స్వీకరించవలెను.

**రిజిస్ట్రరు పుస్తకమును నిర్వహించుట, దాని నుండి తీయబడిన ఉద్ధరణలను రిజిస్ట్రారు–జనరలు వద్ద ఉంచుట.**

62. (1) 9వ పరిచ్ఛేదము క్రింద లైసెన్సు పొందిన ప్రతి వ్యక్తి ఇంగ్లీషులో గాని, వివాహము ఏ జిల్లాలో లేక రాజ్యములో జరుపబడినదో ఆ జిల్లాలో లేక రాజ్యములో సాధారణముగ ఉపయోగించు వాడుక భాషలోగాని, మరియు అతనికి లైసెన్సు ఇచ్చినట్టి రాజ్య ప్రభుత్వము ఆయా సమయములందు విహితపరచునట్టి ప్రరూపములో, ఈ భాగము క్రింద తన సమక్షమున జరుపబడిన వివాహములన్నిటి రిజిస్ట్రరు పుస్తకము నొకదానిని నిర్వహించవలెను, సదరు రాజ్య ప్రభుత్వము విహిత పరచునట్టి ప్రరూపములోను, అట్టి అంతరావధులలోను, కడపటి అంతరావధి తర్వాత అతని రిజిస్ట్రరు పుస్తకములో చేయబడిన నమోదులన్నిటి యాదార్థమైన మరియు తగురీతిగా అధిప్రమాణీకరించబడిన ఉద్ధరణలను ఆ రాజ్యప్రభుత్వ పరిపాలనక్రింది రాజ్య క్షేత్రములలోని జనన, మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు–జనరలు కార్యాలయములో ఉంచవలెను.

**రిజిస్ట్రరు పుస్తకములో వెదకుట, నమోదుల నకళ్ళు.**

63. వివాహ సర్టిఫికేట్లను ఇచ్చుటకు ఈ చట్టము క్రింద లైసెన్సు పొంది 62వ పరిచ్ఛేదము క్రింద వివాహముల రిజిస్ట్రరు పుస్తకమును నిర్వహించు ప్రతి వ్యక్తి, యుక్తమైన అన్ని వేళలయందును, అట్టి పుస్తకములోని ఏదేని నమోదును వెదకుటకు అనుమతించవలెను. మరియు సముచితమైన ఫీజును చెల్లించిన మీదట, అందులోని ఏదేని నమోదు యొక్క నకలును తన సంతకముతో ధ్రువీకరించి ఈయవలెను.

**భాగము I, లేక భాగము III క్రింద జరిగిన భారతీయ క్రైస్తవుల వివాహములను రిజిస్ట్రరు చేయవలసినట్టి పుస్తకములు.**

64. రిజిస్ట్రరు పుస్తకము యొక్క ప్రరూపమునకు, దాని ఉద్ధరణలను ఉంచుటకు, అందలి నమోదులను వెదకుటను అనుమతించుటకు మరియు అందలి నమోదుల యొక్క నకళ్లను ఇచ్చుటకు సంబంధించిన 62వ మరియు 63వ పరిచ్ఛేదముల నిబంధనలు 37వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడిన పుస్తకములకు ఆవశ్యకమైన మార్పులతో వర్తించును.

**భాగము VI రోమను క్యాథలిక్కులకు వర్తించకుండుట. కొన్ని వివాహముల వ్యావృత్తి.**

65. ఈ చట్టములోని ఈ భాగము 62వ మరియు 63వ పరిచ్ఛేదములకు సంబంధించి 64వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడినంతమేరకు తప్ప, రోమను క్యాథలిక్కుల మధ్య జరుగు వివాహములకు వర్తించదు. కాని ఇందులో నున్నదేదియు, 1865 ఫిబ్రవరి ఇరువది మూడవ దినమునకు పూర్వము 1864 లోని 25వ చట్టము యొక్క భాగము V లోని నిబంధనల క్రింద రోమను క్యాథలిక్కుల మధ్య జరిగిన ఏదేని వివాహమును చెల్లనిదిగ చేయదు.

## భాగము – VII

## శాస్తులు.

**వివాహమును జరిపించుకొనుటకై తప్పుడు ప్రమాణము, ప్రఖ్యానము, నోటీసు, లేక సర్టిఫికేటు.**

66. వివాహమును జరిపించుకొను, లేక వివాహపు లైసెన్సును ఇప్పించుకొను నిమిత్తము ఉద్దేశపూర్వకముగా–

(ఏ) ఈ చట్టము ద్వారా గాని ఇంగ్లండు చర్చి, స్కాట్‌లాండు చర్చి, రోమ్ చర్చి – వీటిలో దేనియొక్క వైవాహిక క్రియలను, సంస్కారముల ననుసరించి వివాహము జరుపుటకు ఉద్దేశింపబడినదో దాని ఏదేని నియమము, లేక ఆచారము ద్వారా గాని ప్రమాణము, లేక ప్రఖ్యానము అవసరమై ఉన్నయెడల తప్పుడు ప్రమాణము, లేక ప్రఖ్యానము చేయు వారెవరైనను, లేక

**1860 లోని 45వది.**

(బీ) ఈ చట్టము ద్వారా నోటీసు, లేక సర్టిఫికేటు కోరబడినయెడల తప్పుడు నోటీసుపై లేక సర్టిఫికేటుపై సంతకము చేయువారెవరైనను భారత శిక్షా స్మృతి యొక్క 193వ పరిచ్ఛేదము క్రింద మూడు సంవత్సరముల కాలావధి దాకా ఉండగల ఏదోఒక రకపు కారావాసముతో మరియు న్యాయస్థానపు వివేచనానుసారముగ జుర్మానాతో శిక్షింపదగు అపరాధమును చేసినట్లు భావింపబడుదురు.

67. వివాహమునకు శాసనము ద్వారా ఎవరి సమ్మతి అవసరమో తానే ఆ వ్యక్తినని తప్పుడు కథనము చేసి అట్టి కథనము తప్పుడుదని ఎరిగియుండి లేక విశ్వసించి యుండి లేదా నిజమైనదని విశ్వసించుటకు కారణము లేకుండి, ఆ వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును జారీ చేయుటను నిషేధించు వారెవరైనను భారత శిక్షా స్మృతిలోని 205వ పరిచ్ఛేదములో వివరింపబడిన అపరాధమును చేసినట్లు భావింపబడుదురు.

తప్పుడు ప్రతిరూపణ చేయుట ద్వారా, వివాహ రిజిస్ట్రారు సర్టిఫికేటును జారీచేయుటను నిషేధించుట.

68. వివాహములను జరుపుటకు ఈ చట్టములోని 5వ పరిచ్ఛేదము ద్వారా ప్రాధికారము లేకయే, వివాహ సంస్కారము జరుగునట్టి జిల్లాలో వివాహ రిజిస్ట్రారు లేని సమయములో, వివాహ పక్షకారులలో ఒకరు గాని, ఉభయులు గాని క్రైస్తవుడు లేక క్రైస్తవులు అయిన వ్యక్తుల మధ్య వివాహమును జరుపు లేక జరుపుచున్నట్లు ప్రకటించుకొను వారెవరైనను, పది సంవత్సరములదాక ఉండగల కారావాసముతో లేక (ఏడు సంవత్సరములకు లేక ఆ పైన కారావాస దండనకు బదులుగా) ఏడు సంవత్సరములకన్న తక్కువకాని, మరియు పది సంవత్సరములకన్న మించని కాలావధికి ద్వీపాంతరవాసముతో శిక్షింపబడుదురు. జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

తగిన ప్రాధికారము లేకుండ వివాహమును జరుపుట.

69. వివాహ పక్షకారులలో ఒకరు క్రైస్తవుడు లేక ఉభయులు క్రైస్తవులు అయినట్టి వ్యక్తుల మధ్య ఉదయము ఆరు గంటల నుండి సాయంత్రము ఏడు గంటల మధ్య కాకుండ ఏదేని ఇతర సమయమున, లేక వివాహమును జరుపు వ్యక్తి కాక కనీసము ఇద్దరు విశ్వసనీయులైన సాక్షులు లేకుండ యెరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను వివాహమును జరుపు వారెవరైనను మూడు సంవత్సరముల దాక ఉండగల కారావాసముతో శిక్షింపబడుదురు మరియు జుర్మానాకు కూడ పాత్రులగుదురు.

వివాహమును అనుచితమైన సమయములో, లేక సాక్షులు లేకుండ జరుపుట.

డయాసిస్ ఆంగ్లికన్ బిషప్‌చే లేక అతని కమిస్సరీచే ఈయబడిన ప్రత్యేక లైసెన్సుల క్రింద జరుపబడిన వివాహములకు గాని, రోమ్ చర్చి యొక్క మతాధికారి 10వ పరిచ్ఛేదములో తద్విషయమున పేర్కొనబడిన సాధారణ లేక ప్రత్యేక లైసెన్సు పొంది నప్పుడు అతనిచే సాయంత్రము ఏడు గంటలకు ఉదయము ఆరు గంటలకు మధ్య జరుపబడిన వివాహములకు గాని ఈ పరిచ్ఛేదము వర్తించదు.

ప్రత్యేక లైసెన్సు క్రింద జరుపబడిన వివాహముల వ్యావృత్తి.

స్కాట్‌లాండు చర్చి నియమములు, వైవాహిక క్రియలు, సంస్కారములు, ఆచారములననుసరించి ఆ చర్చి మతాధికారిచే జరుపబడిన వివాహములకు ఈ పరిచ్ఛేదము వర్తించదు.

70. ఈ చట్టము క్రింద వివాహములను జరుపుటకు లైసెన్సును పొందియుండి అట్టి వివాహమునకై వ్రాతమూలకమైన నోటీసు లేకుండ, లేక వివాహ పక్షకారులలో ఒకరు మైనరుగా ఉన్నప్పుడు అట్టి వివాహమును గూర్చిన నోటీసు తనకు అందిన పిమ్మట పదునాలుగు దినముల లోపల అట్టి వివాహమునకై తల్లిదండ్రుల లేక సంరక్షకుల నుండి అవసరమైన సమ్మతిని పొందకుండను, యెరిగియుండియు, బుద్ధిపూర్వకముగను భాగము III క్రింద వివాహమును జరుపునట్టి ఏ మతగురువైనను మూడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడును. జుర్మానాకు కూడ పాత్రుడగును.

నోటీసు లేకుండా లేదా నోటీసు ఇచ్చిన పిమ్మట పదునాలుగు దినముల లోపల మైనరుతో వివాహమును జరుపుట.

71. ఈ క్రింది అపరాధములు, అనగా:-

(1) ఈ చట్టము ద్వారా ఆదేశింపబడినట్లుగ వివాహమును గూర్చిన నోటీసును ప్రచురించకయే యెరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను అట్టి వివాహమునకు ఏదేని సర్టిఫికేటును జారీచేయుట లేక వివాహమును జరుపుట.

సర్టిఫికెటును జారీచేయుట లేక నోటీసును ప్రచురించకుండ వివాహమును జరుపుట

(2) ఏదేని వివాహము విషయమున 40వ పరిచ్ఛేదము క్రింద అవసరమైన నోటీసు నకలు నమోదు చేయబడిన తరువాత రెండు మాసములు గడచిన పిమ్మట అట్టి వివాహమును జరుపుట;

[illegible] వివాహ[illegible] జరుపుట

న్యాయస్థానపు ప్రాధికారము లేకుండ గాని నోటీసు నకలును పంపకుండగాని పదునాలుగు దినముల లోపల మైనరుతో వివాహము జరుపుట.

(3) వివాహ పక్షకారులలో ఒకరు మైనరు అయినప్పుడు, అట్టి వివాహమును గూర్చిన నోటీసు అందిన పిమ్మట పదునాలుగు దినములు గడమటకు పూర్వమే వివాహము జరుపుటక్కై తనకు ప్రాధికారము నొసగు సమర్థ న్యాయస్థానపు ఉత్తరువు ఏదియు లేకుండ, లేక అట్టి నోటీసు నకలు నొకదానిని, ఆ జిల్లాలో ఒకరి కన్న ఎక్కువ మంది వివాహ రిజిస్ట్రారులు ఉండి, తానే సీనియరు వివాహ రిజిస్ట్రారు కానిచో, తపాల ద్వారా గాని లేక అన్యథా గాని ఆ జిల్లా యొక్క సీనియరు వివాహ రిజిస్ట్రారుకు పంపకుండ వివాహమును జరుపుట;

ప్రాధికార పూర్వకముగ నిషేధింపబడి నప్పటికిని సర్టిఫికేటును జారీచేయుట.

(4) ఏదేని సర్టిఫికేటు జారీ చేయుటను నిషేధించుటకు ప్రాధికారము హొందిన ఎవరేని వ్యక్తిచే ఈ చట్టపు నిబంధనల ప్రకారము అట్లు జారీచేయుట నిషేధింపబడి నపుడు తద్విరుద్ధముగ ఆ సర్టిఫికేటును జారీచేయుట-

పై అపరాధములలో దేనినైనను ఈ చట్టము క్రింది వివాహ రిజిస్ట్రారు చేసినపుడు అతడు ఐదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడును. జుర్మానాకు కూడ పాత్రుడగును.

నోటీసు గడువు ముగిసిన పిమ్మట సర్టిఫికేటును జారీచేయుట లేక మైనరు విషయములో నోటీసు ఈయబడిన పిమ్మట పదునాలుగు దినముల లోపల, లేక ప్రాధికృత నిషేధమునకు విరుద్ధముగ సర్టిఫికేటును జారీచేయుట.

72. పైన తెల్పబడినట్లుగ వివాహ రిజిస్ట్రారు నోటీసును నమోదు చేసిన తరువాత రెండు మాసములు గడచిన పిమ్మట వివాహము కొరకు ఏదేని సర్టిఫికేటును ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను జారీచేయు,

లేక వివాహము చేసికొనదలచిన పక్షకారులలో ఒకరు మైనరు అయినయెడల అట్టి నోటీసు నమోదు చేసిన తరువాత పదునాలుగు దినములు గడువక పూర్వము వివాహము కొరకై ఏ సర్టిఫికేటునైనను, లేక ఏ సర్టిఫికేటును జారీచేయుట ఈ విషయమున ప్రాధికారము హొందిన ఎవరేని వ్యక్తిచే పైన తెల్పబడినట్లుగా నిషేధింప బడినదో అట్టి ఏ సర్టిఫికేటునైనను జారీచేయుటకై తనకు ప్రాధికారము నొసగు సమర్థ న్యాయస్థానపు ఉత్తరువు లేకుండ, ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను ఆ సర్టిఫికేటును జారీచేయు,

ఏ వివాహ రిజిస్ట్రారైనను భారత శిక్షా స్మృతి యొక్క 166వ పరిచ్ఛేదము క్రింద అపరాధమును చేసినట్లు భావింపబడును.

ఇంగ్లండు చర్చి, స్కాట్లాండు చర్చి, లేక రోమ్ చర్చి యొక్క మతాధికారులు కాక వివాహమును జరుపుటకు ప్రాధికారము హొందిన ఇతర వ్యక్తులు.

73. వివాహ ప్రకటన తగు విధముగా చేసిన పిమ్మట, లేక డయాసెస్ యొక్క ఆంగ్లికన్ బిషప్ నుండి లేక తద్విషయమున తగు రీతిగా ప్రాధికారమీయబడిన అతని ప్రతినిధి నుండి హొందిన లైసెన్సునుబట్టి వివాహమును జరుపు ఇంగ్లండు చర్చి యొక్క మతాధికారి కాకుండయుండి,

లేక, స్కాట్లాండు చర్చి నియమములు, వైవాహిక క్రియలు, సంస్కారములు, ఆచారములననుసరించి వివాహమును జరుపు ఆ చర్చియొక్క మతాధికారి కాకుండయుండి,

లేక, రోమ్ చర్చి నియమములు, వైవాహిక క్రియలు, సంస్కారములు, ఆచారములననుసరించి వివాహమును జరుపు ఆ చర్చి యొక్క మతాధికారికాకుండయుండి

ఈ చట్టము క్రింద వివాహమును జరుపుటకు ప్రాధికారము హొందియుండి-

నోటీసును ప్రచురించకయే లేక సర్టిఫికేటు గడువు ముగిసిన పిమ్మట సర్టిఫికేటును జారీచేయుట లేక వివాహమును జరుపుట.

ఈ చట్టము నందలి భాగము IIIలో ఆదేశింపబడినట్లుగా అట్టి వివాహమును గురించిన నోటీసును ప్రచురించకుండ, లేక అతిక్రింపజేయకుండ, లేక అతడు సర్టిఫికేటును జారీచేసిన తర్వాత రెండు మాసములు గడచిన పిమ్మట ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను, ఈ చట్టము క్రింద వివాహమునకు ఏదేని సర్టిఫికేటును జారీచేయు, లేక పైన తెల్పబడినట్లుగా అట్టి వ్యక్తుల మధ్య వివాహమును జరుపు వారెవరైనను,

వివాహమును చేసికొనదలచిన వ్యక్తులలో ఒకరు మైనరుగా ఉన్నప్పుడు, అట్టి వివాహమును గురించిన నోటీసు అందినపిమ్మట పదునాలుగు దినములు గడవకపూర్వము లేక అట్టి నోటీసు నకలును వివాహ రిజిస్ట్రారుకు గాని, వివాహ రిజిస్ట్రార్లు ఒకరి కన్న ఎక్కువ మంది ఉన్నయెడల ఆ జిల్లాలోని సీనియరు వివాహ రిజిస్ట్రారుకు గాని, తపాలా ద్వారా లేక అన్యథా పంపకుండా ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను వివాహము కొరకు ఏదేని సర్టిఫికేటును జారీచేయు, లేక అట్టి వ్యక్తుల మధ్య వివాహమును జరుపు వారెవరైనను,

*నోటీసు నిచ్చిన పిమ్మట పదునాలుగు దినముల లోపల మైనరుతో వివాహమునకై సర్టిఫికేటును జారీచేయుట, లేక అట్టి వివాహమును జరుపుట.*

లేక, ఏదేని సర్టిఫికేటును జారీ చేయుటను నిషేధించుటకు ప్రాధికారముగల ఎవరేని వ్యక్తి, ఈ చట్టము క్రింద ఆ సర్టిఫికేటును జారీ చేయుటను నిషేధించినపుడు, ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను దానిని జారీ చేయువారెవరైనను,

*ప్రాధికార పూర్వకముగా నిషేధింపబడి నప్పటికిని సర్టిఫికేటును జారీచేయుట.*

లేక, వివాహమును నిషేధించుటకు ప్రాధికారముగల ఎవరేని వ్యక్తిచే నిషేధింపబడిన ఏదేని వివాహమును ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను జరుపువారెవరైనను,

*ప్రాధికార పూర్వకముగా నిషేధింపబడిన వివాహమును జరుపుట.*

నాలుగు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడుదురు, జుర్మానాకు కూడా పాత్రులగుదురు.

74. ఈ చట్టము నందలి భాగము VI క్రింద వివాహమును గురించిన సర్టిఫికేటును ఇచ్చుటకు లైసెన్సు పొందకయే, అతడు అట్లు లైసెన్సు పొంది యున్నట్లు భ్రమింపజేయు ఉద్దేశముతో అట్టి సర్టిఫికేటును ఇచ్చు వారెవరైనను ఐదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడుదురు, జుర్మానాకు కూడ పాత్రులగుదురు.

*లైసెన్సు పొందని వ్యక్తి లైసెన్సు పొందియున్నట్లు నటించుచు సర్టిఫికేటు ఇచ్చుట.*

ఈ చట్టము నందలి భాగము VI క్రింద వివాహ సర్టిఫికేట్లను ఇచ్చుటకు లైసెన్సును పొందియుండి, ఆ భాగము ద్వారా అతనిపై మోపబడిన కర్తవ్యములలో దేనినైనను నిర్వర్తించుటకు న్యాయసంగతమైన హేతువేదియు లేకుండ నిరాకరించు, లేక బుద్ధిపూర్వకముగా ఉపేక్షించు, లేక నిర్వర్తించకుండు వారెవరైనను వంద రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడుదురు.

75. ఏదేని రిజిస్టరు పుస్తకమును గాని, దాని మరుప్రతి సర్టిఫికేట్లను గాని, ఏదేని తద్భాగమును గాని, దాని నుండి తీయబడిన ఏదేని అధిప్రమాణీకృత ఉద్ధరణను గాని, తాను స్వయముగా, లేక మరొకరి ద్వారా బుద్ధిపూర్వకముగా నాశముచేయు, లేక వాటికి హానికలిగించు వారెవరైనను,

*రిజిస్టరు పుస్తకములను నాశముచేయుట, లేక తప్పుడువిగా తయారుచేయుట.*

లేక, అట్టి రిజిస్టరు పుస్తకము యొక్క ఏదేని భాగమును లేక మారు ప్రతి సర్టిఫికేటును తప్పుడుగా తయారుచేయు, లేక నకిలీగా తయారుచేయు వారెవరైనను,

లేక, ఏదేని అట్టి రిజిస్టరు పుస్తకములో లేక మారు ప్రతి సర్టిఫికేటులో లేక అధిప్రమాణీకృత ఉద్ధరణలో ఏదేని తప్పుడు నమోదును బుద్ధిపూర్వకముగా చేర్చు వారెవరైనను,

ఏడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడుదురు, జుర్మానాకు కూడ పాత్రులగుదురు.

76. ఈ చట్టము క్రింద శిక్షింపదగు ప్రతి అపరాధము విషయమున అభియోగమును, ఆ అపరాధము చేయబడినప్పటినుండి రెండు సంవత్సరముల లోపల ప్రారంభించవలెను.

*ఈ చట్టము క్రింద [illegible]గములు [illegible] కాలపరిమితి*

## భాగము VIII

## వివిధ విషయములు.

ఈ చట్టము ననుసరించి జరిగిన వివాహముల విషయమున రుజువుచేయ బడనక్కరలేని విషయములు.

77. ఏదేని వివాహము 4వ మరియు 5వ పరిచ్ఛేదముల నిబంధనల ననుసరించి జరుపబడినప్పుడెప్పుడైనను, ఈ క్రింది విషయములలో దేనిని గూర్చియైనను, కేవలము ఏదేని క్రమరాహిత్యత కలదను కారణముగా అది ప్రభావశూన్యము కారాదు. అవేవనగా:-

(1) వివాహము చేసికొనిన వ్యక్తుల నివాస స్థానమును గూర్చి లేక అట్టి వివాహమునకు శాసనము ద్వారా ఎవరి సమ్మతి అవసరమో ఆ వ్యక్తి సమ్మతిని గూర్చి చేయబడిన ఏదేని కథనము;

(2) వివాహమును గురించిన నోటీసు;

(3) సర్టిఫికేటు, లేక దాని అనువాదము;

(4) వివాహము జరుపబడినట్టి సమయము, స్థలము;

(5) వివాహమును రిజిస్టరు చేయుట.

తప్పులను సరిదిద్దుట.

78. ఏదేని వివాహమును రిజిస్టరు చేయవలసిన కర్తవ్య భారము కలిగి, ఏదేని నమోదునందు ప్రరూపత:, లేక సారత: ఏదేని తప్పుకలదని కనుగొనిన ప్రతివ్యక్తియు, అట్టి తప్పును కనుగొనిన పిమ్మట ఒక మాసము లోపల, వివాహిత వ్యక్తుల సమక్షమున గాని, వారు మరణించిన లేదా హాజరులో లేని సందర్భములో ఇతర విశ్వసనీయ సాక్ష్యులిరువురి సమక్షమున గాని మొట్ట మొదటి నమోదులో ఎట్టి మార్పు చేయకుండ మార్జినులో నమోదు చేయుట ద్వారా ఆ తప్పును సరిదిద్ద వలెను. మార్జినులో చేసిన నమోదుపై సంతకము చేసి అట్లు సరిదిద్దిన తేదీని వేయవలెను. ఆ వ్యక్తి అందుకు సంబంధించిన సర్టిఫికేటులో మార్జినులో నమోదు చేసిన విధముగా చేయవలెను.

ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి నమోదును అది ఎవరి సమక్షమున చేయబడినదో ఆ సాక్షులు సాక్ష్యాంకనము చేయవలెను.

అట్టి సర్టిఫికేటును జనన, మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు ఇదివరకే పంపియుండినయెడల అట్టి వ్యక్తి తప్పుగా ఉన్న మొట్ట మొదటి నమోదు యొక్కయు, అందు మార్జినులో చేసిన దిద్దుబాటు యొక్కయు సర్టిఫికేటును విడిగా అదేరీతిగా తయారుచేసి పంపవలెను.

నమోదులను వెదకుట మరియు వాటి నకళ్లు.

79. ఈ చట్టము క్రింద వివాహమును జరుపు మరియు ఇందు మూలముగా దానిని రిజిస్టరు చేయవలసియుండు ప్రతి వ్యక్తి;

మరియు ఈ చట్టము క్రింద వివాహములకు సంబంధించిన ఏదేని రిజిస్టరు, లేక ఏదేని సర్టిఫికేటు, లేక రెండవ ప్రతి, లేక సర్టిఫికేటు నకళ్ల యొక్క అభిరక్షను తత్సమయమున కలిగియున్న ప్రతి వివాహ రిజిస్ట్రారు, లేక జనన, మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలు,

సరియైన ఫీజు చెల్లించబడిన మీదట, యుక్తమైన అన్ని వేళలందును, అట్టి రిజిస్టరును, లేక అట్టి సర్టిఫికేటు, లేక రెండవ ప్రతి, లేక నకళ్ల కొరకు వెదకు కొనుటకు అనుమతించవలెను, మరియు దానిలో చేయబడిన ఏదేని నమోదు యొక్క నకళ్లను సంతకము చేసి ఈయవలెను.

80. ఈ చట్టము క్రింద నిర్వహించవలసియున్న వివాహముల రిజిస్టరు యొక్క లేక అందచేయవలసినట్టి ఏదేని సర్టిఫికేటు, లేక రెండవ ప్రతి యొక్క అభిరక్ష ఈ చట్టము క్రింద అప్పగించబడిన వ్యక్తి సంతకము చేసినట్లు తాత్పర్యమునిచ్చు అట్టి రిజిస్టరులోని ఒక వివాహమును గూర్చిన ఏదేని నమోదు యొక్క లేక అట్టి సర్టిఫికేటు లేక రెండవ ప్రతి యొక్క ప్రతి ధ్రువీకృత నకలును, అట్లు నమోదు చేయబడినట్లు తాత్పర్యమునిచ్చు వివాహమునకు లేక అందులో అట్లు ధ్రువీకరింపబడినట్లు తాత్పర్యము నిచ్చు సంగతులకు సాక్ష్యముగా, క్రమముగా అట్టి రిజిస్టరును లేక సర్టిఫికేటును లేక రెండవ ప్రతిని, లేక అందలి ఏదేని నమోదును లేదా అట్టి నకలును అదనముగ ఋజువు పరచనక్కర లేకుండనే, స్వీకరించవలెను. — వివాహముల రిజిస్టరు మున్నగు వాటి లోని నమోదు యొక్క ధ్రువీకృత నకలు సాక్ష్యమగుట.

81. జనన, మరణముల మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలు, ప్రతి సంవత్సరము త్రైమాసికాంతమున ఆ త్రైమాసిక కాలావధిలో తనకు పంపబడిన వివాహముల సర్టిఫికేట్ల నుండి, ఏ వివాహ సర్టిఫికేట్ల సాక్ష్యము ఇంగ్లండుకు పంపబడవలెనని తనను నియమించిన ప్రభుత్వము కోరునో ఆ వివాహముల సర్టిఫికేట్లను ఎంపిక చేయవలెను. ఆ సర్టిఫికేట్లను సంతకము చేసి, కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను. — కొన్ని వివాహముల సర్టిఫికేట్లను కేంద్ర ప్రభుత్వమునకు పంపవలసి యుండుట.

82. ఈ చట్టము క్రింద– — రాజ్య ప్రభుత్వము ఫీజును విహితము చేయుట.

వివాహములను గురించిన నోటీసులను స్వీకరించి, వాటిని ప్రచురించుటకు;

వివాహ రిజిస్ట్రారులు వివాహ సర్టిఫికేట్లను జారీ చేయుటకు మరియు వివాహములను రిజిష్టరు చేయుటకు,

సదరు రిజిస్ట్రారులు వివాహ సర్టిఫికేట్లను జారీ చేయరాదను అభ్యంతరములను నమోదు చేయుటకు, వాటిని జారీ చేయుటను నిషేధించుటకు;

రిజిస్టరు పుస్తకములను, లేక సర్టిఫికేట్లను, లేక రెండవ ప్రతులను, వాటి నకళ్లను వెదకుటకు; 63 మరియు 79 పరిచ్ఛేదముల క్రింద దాని లోని నమోదుల నకళ్లను ఇచ్చుటకు–

ఫీజు విధింపదగియుండును.

రాజ్య ప్రభుత్వము ఆయా విషయములకు అట్టి ఫీజు మొత్తమును నియతము చేయవలెను.

మరియు ఆయా సమయములందు సాధారణముగ గాని ప్రత్యేక సందర్భములలో గాని ప్రభుత్వమునకు సబబని తోచినట్లుగ వాటిని మార్చవచ్చును లేక పరిహరించ వచ్చును.

83. (1) రాజ్య ప్రభుత్వము, 82వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన ఫీజును వ్యయనము చేయుటకు, రిజిస్టరు పుస్తకములను సరఫరా చేయుటకు, ఈ చట్టము క్రింద జరుపబడిన వివాహముల వివరణలను తయారుచేయుటకు మరియు వాటిని సమర్పించుటకు సంబంధించి రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. — నియమములు చేయుటకు అధికారము.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద రాజ్య ప్రభుత్వముచే చేయబడిన ప్రతియొక నియమము అది చేయబడిన పిమ్మట వీలైనంత త్వరగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచబడవలెను.

84. (ఇండియాలోని దేశీయ రాజ్యములకు ఫీజును మరియు నియమావళిని విహితము చేయుటకు అధికారము) అ.ఉ. 1950 ద్వారా రద్దు చేయబడినది.

**జిల్లా న్యాయాధీశుడుగా ఎవరు ఉండవలెనో ప్రఖ్యానించుటకు అధికారము.**

85. రాజ్య ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టము వర్తించు ఏదేని స్థలములో ఎవరు జిల్లా న్యాయాధీశుడుగా భావించబడవలెనో ప్రఖ్యానించవచ్చును.

86. (ఇండియాలోని దేశీయ రాజ్యములను గూర్చి వినియోగింపదగు అధికారములు మరియు కృత్యములు) అ.ఉ. 1950 ద్వారా రద్దు చేయబడినది.

**కాన్సలరు వివాహముల వ్యావృత్తి.**

87. ఈ చట్టములోనున్నదేదియు మతగురువు, కాన్సలు, లేక కాన్సలరు ఏజెంటు ఏ రాజ్యమునకు ప్రతినిధియో ఆ రాజ్య పౌరుల మధ్య అట్టి రాజ్య శాసనముల ననుసరించి అతనిచే జరుపబడిన ఏ వివాహమునకైనను వర్తించదు.

**వరుసకాని సంబంధముల లోపలి వివాహములకు శాసన మాన్యత కలుగ జేయకుండుట.**

88. ఈ చట్టములోనున్నదేదియు, పక్షకారులలో ఏ ఒక్కరికైన వర్తించదగిన వైయక్తిక శాసనము అతనికి లేక ఆమెకు వరుసకాని సంబంధమని నిషేధించిన ఏ వివాహమునకైనను శాసనమాన్యత కలుగజేయునదిగ భావించబడరాదు.

## అనుసూచి I

(12వ, 38వ పరిచ్ఛేదములు చూడుడు)

## వివాహమును గురించిన నోటీసు.

..... యొక్క మతగురువుకు (లేక రిజిస్ట్రారుకు),

నోటీసు ఇచ్చిన తేదీ నుండి మూడు క్యాలెండరు మాసముల లోపల నాకు ఇందు పేర్కొనబడి, వివరములు ఈయబడిన ఇతర పక్షకారుతో వివాహము జరుగవలెనని ఉద్దేశించబడినదని తదనుకూలముగ నేను నోటీసును ఇచ్చుచున్నాను (ఆ వివరము లేవనగా)—

| పేరు | స్థితి | హోదా లేక వృత్తి | వయస్సు | నివాస స్థానము | ఎంత కాలము నుండి నివసించుచున్నది | వివాహము జరుపవలసినట్టి చర్చి, ఛాపెల్, లేక ఆరాధన స్థలము. | పక్షకారులు వేరు వేరు జిల్లాలలో నివసించుచున్నప్పుడు ఇతర పక్షకారు నివసించుచున్నట్టి జిల్లా. |
|---|---|---|---|---|---|---|---|
| జేమ్సు స్మిత్ | విధురుడు | వడ్రంగి | వివాహోర్హమైన వయస్సు | 16, క్వీన్ వీధి | 23 దినములు | స్కాట్‌లాండు చర్చి యొక్క ఫ్రీచర్చి, కలకత్తా | |
| మార్గరెట్ గ్రీన్ | అవివాహిత స్త్రీ | — | మైనరు | 20, హేస్టింగ్స్ వీధి | ఒక మాసమునకు మించి | | |

ఈ .......... తేదీన సంతకము చేయబడినది.

(సంతకము చేయబడినది) జేమ్సు స్మిత్

(దీని లోని ఖాళీ గడి పక్షకారులలో ఒకరు మరొక జిల్లాలో నివసించుచున్నప్పుడు మాత్రమే పూరింపబడవలెను. తక్కిన గడులను సందర్భానుసారముగ పూరింపవలెను.)

## అనుసూచి II

(24వ, 50వ పరిచ్ఛేదములు చూడుడు)

### నోటీసు అందినట్లు సర్టిఫికేటు.

........ అను నేను, పక్షకారులలో ఒకర్నైన ........ యొక్క సంతకముతో అందజేయబడినద్నై, అందులో పేర్కొనబడి, వివరించ బడిన పక్షకారుల మధ్య ఉద్దేశించబడిన వివాహమును గురించిన నోటీసు, నావద్దనున్న వివాహ నోటీసు పుస్తకములో ............ తేదీన తగు రీతిగా నమోదు చేయబడినదనియు (అ వివరములేవనగా)-

| పేర్లు | స్థితి | హోదా లేక వృత్తి | వయస్సు | నివాస స్థానము | ఎంత కాలము నుండి నివసించుచున్నది | వివాహము జరుపవలసిన చర్చి, ఛాపెల్, లేక ఆరాధన స్థలము. | పక్షకారులు వేరు వేరు జిల్లాలలో నివసించుచున్నప్పుడు ఇతర పక్షకారు నివసించుచున్నట్టి జిల్లా. |
|---|---|---|---|---|---|---|---|
| జేమ్స్ స్మిత్ | విధురుడు | వడ్రంగి | వివాహార్హమైన వయస్సు | 16, క్వీన్ వీధి | 23 దినములు | స్కాట్లాండు చర్చి యొక్క ఫ్రీచర్చి, కలకత్తా. | |
| మార్గాగ్రీన్ | అవివాహిత స్త్రీ | --- | మైనరు | 20, హేస్టింగ్స్ వీధి | ఒక మాసమునకు మించి | | |

1872 లోని 15వది. మరియు భారతీయ క్రైస్తవ వివాహ చట్టము, 1872 యొక్క 17వ లేక 41వ పరిచ్ఛేదము ద్వారా కోరబడిన ప్రఖ్యానము, లేక ప్రమాణము సదరు జేమ్స్ స్మిత్‌చే తగు రీతిగా చేయబడినదనియు ఇందు మూలముగా ధ్రువీకరించుచున్నాను.

నోటీసును నమోదు చేసిన తేదీ. ఈ సర్టిఫికేటును జారీ చేయరాదని నిషేధించుటకు ప్రాధికారము పొందిన ఏ వ్యక్తి గాని అది జారీ చేయబడరాదని నిషేధించలేదు.

సర్టిఫికేటు ఇవ్వ బడిన తేదీ. దీనికి సాక్ష్యముగ నేను .......... దినమున సంతకము చేయడమైనది.

(సంతకము చేయబడినది)

........ తేదీన గాని అంతకు పూర్వము గాని వివాహము జరుపబడిననే తప్ప ఈ సర్టిఫికేటు ప్రభావశూన్యమగును.

(దీని లోని ఖాళీ గడి పక్షకారులలో ఒకరు మరొక జిల్లాలో నివసించుచున్నప్పుడు మాత్రమే పూరింపబడవలెను. తక్కిన గడులను సందర్భానుసారముగ పూరింపవలెను.)

# అనుసూచి III

(28వ, 31వ పరిచ్ఛేదములు చూడుడు)

## వివాహముల రిజిస్టరు యొక్క ప్రరూపము

(కలకత్తా, మద్రాసు, బొంబాయిల యొక్క ఆర్చిడీకన్రీ వివాహముల త్రైమాసిక వివరణలు.)

కలకత్తా, మద్రాసు, బొంబాయిల యొక్క ఆర్చిడీకన్రీ యొక్క రిజిస్ట్రారున్నైన ................ అను నేను, దీనికి అనుబంధించబడినవి, మూలపత్రముల యొక్క సరియైన నకళ్లనియు, మరియు (x) క్రీస్తు సంవత్సరము .......... దినమున ప్రారంభమై ............. తో అంతమగు మూడు మాసముల కొరకు తయారుచేయబడి నాకు పంపబడిన కలకత్తా, మద్రాసు, బొంబాయిల యొక్క ఆర్చిడీకన్రీలో జరిగిన వివాహముల అధికారిక త్రైమాసిక వివరణములనియు ఇందుమూలముగా ధ్రువీకరించుచున్నాను.

(రిజిస్ట్రారు సంతకము)

కలకత్తా, మద్రాసు, బొంబాయిల యొక్క ఆర్చిడీకన్రీ యొక్క రిజిస్ట్రారు.

అలహాబాదు
బ్యారెక్‌పూర్
బెరెల్లి
కలకత్తా మొదలగు చోట్ల

జరుపబడిన వివాహములు.

| ఎప్పుడు వివాహము జరిగినది | | | పక్షకారుల పేర్లు | | వయస్సు | స్థితి | హోదా లేక వృత్తి | వివాహ సమయమున నివాసము | తండ్రి పేరు, ఇంటి పేరు | ప్రకటన ద్వారా లేక లైసెన్సు ద్వారా | పక్షకార్ల సంతకములు | హాజరైన ఇద్దరు, లేక అంతకు ఎక్కువ మంది సాక్షుల సంతకములు | వివాహమును జరుపు వ్యక్తి సంతకము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సంవత్సరము | మాసము | దినము | క్రైస్తవ నామము | ఇంటిపేరు | | | | | | | | | |
| | | | | | | | | | | | | | |

## అనుసూచి IV

(32వ మరియు 54వ పరిచ్ఛేదములు చూడుడు)

### వివాహముల రిజిస్టరు పుస్తకము

| సంఖ్య | ఎప్పుడు వివాహము జరిగినది | | | పక్షకారుల పేర్లు | | వయస్సు | స్థితి | హోదా లేక వృత్తి | వివాహ సమయమున నివాసము | తండ్రి పేరు మరియు ఇంటి పేరు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | దినము | మాసము | సంవత్సరము | క్రైస్తవ నామము | ఇంటి పేరు | | | | | |
| | | | | జేమ్స్<br>మార్తా | వైట్<br>డంకన్ | 26 సంవత్సరములు<br>17 సంవత్సరములు | విధురుడు<br>అవివాహిత స్త్రీ | వడ్రంగి<br>— | • ఆగ్రా<br>ఆగ్రా | విలియమ్ వైట్<br>జాన్ డంకన్ |

............ లో వివాహమైనది.

ఈ వివాహము మా మధ్య జరుపబడినది: (జేమ్స్ వైట్,) (మార్తా డంకన్,)

మా సమక్షమున జరుపబడినది: (జాన్ స్మిత్.) (జాన్ గ్రీన్.)

309/27

<u>వివాహ సర్టిఫికేటు</u>

| సంఖ్య | ఎప్పుడు వివాహము జరిగినది | | | పక్షకారుల పేర్లు | | వయస్సు | స్థితి | హోదా లేక వృత్తి | వివాహ సమయమున నివాసము | తండ్రి పేరు మరియు ఇంటి పేరు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | దినము | మాసము | సంవత్సరము | క్రైస్తవ నామము | ఇంటి పేరు | | | | | |
| | | | | జేమ్స్ | వైట్ | 26 సంవత్సరములు | విధురుడు | వడ్రంగి | ఆగ్రా | విలియమ్ వైట్ |
| | | | | మార్తా | డంకన్ | 17 సంవత్సరములు | అవివాహిత స్త్రీ | — | ఆగ్రా | జాన్ డంకన్ |

............. లో వివాహమైనది.

ఈ వివాహము మా మధ్య జరుపబడినది: (జేమ్స్ వైట్,) (మార్తా డంకన్,)

మా సమక్షమున జరుపబడినది: (జాన్ స్మిత్.) (జాన్ గ్రీన్.)

అనుసూచి V

అను[illegible] V (రద్దు చేయబడిన అనుశాసనములు) రద్దు చేయు చట్టము, 1938 (1938 లోని 1వ చట్టము) 2వ పరిచ్ఛేదము మరియు అనుసూచి భాగము 1 ద్వారా రద్దు[illegible].